

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 7 ఆగష్టు 2025 పేజీలు 8


# పెబ్బేరు మున్సిపాలిటీయా మజాకా..

- మూడు నెలలు అయినా నూతన ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వని మున్సిపల్ అధికారులు
- పర్మిషన్ ఇవ్వక ఆగిపోయిన ఇండ్ల నిర్మాణాలు
- జాడే లేని మున్సిపల్ టిపిఓ
- సమాధానం చెప్పని మున్సిపల్ అధికారులు
- అయోమయంలో పెబ్బేరు పట్టణ ప్రజలు




**పెబ్బేరు మేజర్‌న్యూస్:** పెబ్బేరు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం అంతా ఇంతా కాదు.. పట్టణం దినదిన అభివృద్ధిలో భాగంగా విస్తరిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో మున్సిపాలిటీ లో అభివృద్ధి కుంటుపడుతుంది.. పట్టణంలో నూతనంగా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు పర్మిషన్ ఇవ్వకపోవడంతో కొన్ని ఇండ్లు నిర్మాణం ఆగిపోయిన సంఘటనలు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో చోటు చేసుకుంటున్నాయి. అందుబాటులో ఉండవలసిన మున్సిపల్ టిపీఓ ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి ఇండ్ల నిర్మాణాలు మూడు నెలలుగా ఆగిపోయాయి. పెబ్బేరు మున్సిపాలిటీ ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ కొన్ని రోజులుగా తిరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయంపై మున్సిపల్. మేనేజర్ గణేష్ బాబు ని సంప్రదించగా. టీపిఓ మూడు నెలలు లీవ్ పెట్టిందని కచ్చితంగా టీపిఓ వచ్చేవరకు ఇల్లు నిర్మాణం చేపట్ట వద్దని వారు చెప్తున్నారు. మేము సబ్ కలెక్టర్కు టిపిఓ లేరని వినతిపత్రం ఇచ్చాము ఇచ్చిన టిపిఓ ఇన్చార్జిగా ఎవరిని పంపలేదని ఆయన అన్నారు. కమిషనర్ హెల్త్ ప్రాబ్లం వల్ల లీవ్ పెట్టారని కమిషనర్ వచ్చిన తర్వాత మళ్లీ కలెక్టర్ ఆఫీస్ కు లెటర్ పంపుతామని ఆయన తెలిపారు.వచ్చేది వానాకాలం అని ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వకపోతే ఇళ్ల నిర్మాణం చేయడానికి ఇబ్బంది అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఆర్థిక పరిస్థితులు బాగా లేక పర్మిషన్ ఇస్తే బ్యాంకులో లోను తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకోవడానికి ఎదురుచూస్తున్న కొంతమందికి ఇబ్బందికరంగా ఉందని దీని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమిషనర్ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.లేనియెడల జిల్లా కలెక్టరేట్ ముందర ధర్నా చేస్తామని పెబ్బేరు పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



టిపిఓ మూడు నెలలు. లాంగ్ లీవ్ పెట్టినందు వలన సబ్ కలెక్టర్ గారికి లెటర్ పంపించాము వారు టిపిఓ ని ఇన్చార్జిగా పంపించిన వెంటనే మేము ఇండ్ల పర్మిషన్లు ఓకే చేసి పంపిస్తాము అని అన్నారు.

*- గణేష్ బాబు, మున్సిపాలిటీ మేనేజర్ పెబ్బేర్*



పెబ్బేమున్సిపాలి కేంద్రంలో నేను మున్సిపాలిటీ లో పర్మిషన్‌కు అప్లై చేసి మూడు నెలలు కావస్తున్నా ఇప్పటికి నాకు పర్మిషన్ రాలేదు వచ్చేది వాన కాలము ఇప్పటికైనా స్పందించి పర్మిషన్ తొందరగా ఇవ్వగలరని మనవి.

*- భీమేశ్వర్ రెడ్డి పెబ్బేరు*

# పాఠశాల పరిశుభ్రతపై కలెక్టర్ అసంతృప్తి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రంను,ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, పాఠశాల ఆవరణంలో చెత్తాచెదారాన్ని, అపరిశుభ్రతను చూసి,పంచాయతీ కార్యదర్శి పాఠశాల సిబ్బందిపై అసహనం వ్యక్తం చేస్తూ,వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటే మీరంతా ఏమి చేస్తున్నారని, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రంలో విద్యార్థుల హాజరును, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు, అంగన్వాడి విద్యార్థులకు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలన్నారు, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. 3వ, తరగతి విద్యార్థులతో ఆంగ్ల అక్షరమాలను చదివించి, గణిత చతుర్విధ ప్రక్రియలను ప్రస్తావించారు. పాఠశాల గ్రంథాలయాన్ని పరిశీలించి. గ్రంథాలయ పీరియడ్‌లో విద్యార్థులకు కథలకు సంబంధించిన పుస్తకాలను ఇచ్చి,వారు చదివిన కథలను తిరిగి వివరించే విధంగా ప్రోత్సహించాలని, విద్యార్థుల గ్రంథ పఠన సమయంలో మండల తహసిల్దార్, ఎంపీడీవోలు కూడా సందర్శించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ప్రయోగశాలను పరిశీలించారు. కళాశాలలో టాయిలెట్స్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా,వెంటనే టాయిలెట్స్ నిర్మాణం మిగతా 2లో


## మదనాపురం తాహసిల్దార్ కార్యాలయ సిబ్బందిపై

# కలెక్టర్ సీరియస్..?

- డబ్బుల కోసం ప్రజలను వేధిస్తే చర్యలు తప్పవు..!
- మాకొద్దు బాబోయ్ లంచం
- డబ్బులు ఎవ్వరికి ఇవ్వవద్దు
- ఉచితంగా పనులు చేసి పంపుతాం
- "సూర్య" కథనానికి స్పందించిన కలెక్టర్



**మదనాపురం మేజర్‌న్యూస్:** మదనాపురం తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది మండల కార్యాలయానికి వచ్చే రైతులను వివిధ పనుల కోసం వచ్చే ప్రజలను లంచాలు ఇవ్వమని వేధిస్తున్నట్లు ఆరోపణలు వెలివెత్తిన నేపథ్యంలో.. ఇదే విషయమై ఈనెల 5వ తేదీన సూర్య దినపత్రికలో " మదనాపురం తాహసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ నజర్" అనే కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ మదనాపురం తాహసిల్దార్ కార్యాలయం లో వివిధ సెక్షన్లలో పనిచేసే సిబ్బందిపై సీరియస్ అయినట్లు తెలిసింది.. తాసిల్దార్ జె కే మోహన్‌తో కలెక్టర్ కార్యాలయంలో జరిగే పలు పనుల పై సమాచారం సేకరించారు. డబ్బుల కోసం వేధించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. మండల కార్యాలయానికి వచ్చే రైతులు ప్రజలు.. తాసిల్దార్ కార్యాలయంలో పని చేసే సిబ్బందికి ఎలాంటి డబ్బులు ఇవ్వవద్దని తాసిల్దార్ ప్రజలకు సూచించారు. అందుకు సంబంధించి ఒక "గమనిక" సూచిక బోర్డును తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. తమ కార్యాలయంలో ఎవరైనా డబ్బుల కోసం సిబ్బంది డిమాండ్ చేస్తే.. మండల ప్రజలు తనను సంప్రదించాలని తహసిల్దార్ జె కే మోహన్ తెలిపారు.



గమనిక

# ప్రతి ఒక్కరు జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి,



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జయంతి వేడుకలకు శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధననే శ్వాసగా, ఆశయంగా భావించి జీవితాంతం ఆ దిశగా నిరంతరంగా పోరాడిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్, స్వాప్నికుడిగా ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి కొనియాడారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ తెలంగాణ తొలి ఉద్యమంలో రాష్ట్ర సాధన అనే భావన ప్రజల మనసులలో నిలిచిపోయేలా చేయడంలో ఆయన పాత్ర అమోఘం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బలమైన మౌలిక శిల్పిగా నిలిచింది. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన చిరకాలం చెరగని గుర్తుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఖాజా నాజిమ్ అలీ అప్సర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిశుభ్రతపై కలెక్టర్ అసంతృప్తి

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాలని,కళాశాలకు కంప్యూటర్లను కూడా అందిస్తామని, విద్యార్థులతో మాట్లాడుతూ చదువుపై దృష్టి పెట్టాలని ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ నసీర్ అహ్మద్, డిటి సువర్ణ, ఆర్ఐ గాయత్రి, ఏపీవో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సుష్మ భారతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలపై నమ్మకాన్ని చాటిన ఉపాధ్యాయుడు
## తన కుమార్తెను అదే పాఠశాలలో చేర్పించిన శశిధర్ రెడ్డి

ఊట్కూర్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనే నమ్మకాన్ని ప్రజల్లో పెంపొందించడానికి ఒక ఉపాధ్యాయుడు తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయం. ఊట్కూర్ మండల పరిధిలోని వల్లంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శశిధర్ రెడ్డి, అదే పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతిలో తన కుమార్తె సమన్వితను చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన అధ్యాపకులు, మౌలిక సదుపాయాలు మెరుగ్గా అందుబాటులో ఉన్నాయి. ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపైనే నమ్మకంతో ముందుకు రావాలి" అని తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి కె మాధవి, మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందించిన వారవుతామన్నారు. ఇటువంటి నిర్ణయాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతాయని ఇది ప్రభుత్వం నడుపుతున్న పాఠశాలల పునరుజ్జీవానికి ఒక మంచి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ, ఉపాధ్యాయులు శశిధర్ రెడ్డి, సి ఆర్ పి మహేష్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నులిపురుగుల మాత్రలు వేయించాలి
### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శిరీష



చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ : ఈనెల 11న నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లల్లో నులిపురుగుల నివారణకు మాత్రలను తప్పనిసరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శిరీష బుధవారం తెలిపారు.జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాలు నిండిన బాలలకు నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ మాత్రను వేయించాలన్నారు.నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి తహసిల్దార్ ,ఎంపీడీవో, ఎంఈఓ, ఐ సి టి సి సిబ్బంది, ఉన్నత పాఠశాల, కేజీబీవీ, జూనియర్ కళాశాల లకు సంబంధించిన అధికారులందరూ టాస్క్ ఫోర్స్ గా ఏర్పడి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మందస్తు ఏర్పాట్లను తహసిల్దార్ ఎల్లన్నకు ఓ వివరించినట్లు ఆమె తెలిపారు.ఎన్ డిడి ప్రకారం ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలు 77 33 మంది ఉన్నారని ఆమె తెలిపారు వీరందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఆమె కోరారు.

## ఇందిరమ్మ ఇల్లు స్లాబు పగుళ్లు ఏర్పడ్డాయి



గండీడ్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని జంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోస్గి కృష్ణవేణి కి ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ఆదివారం రోజు స్లాబు వేయడం జరిగింది.నంచర్ల గేటులో ఓ షాపు నుండి అల్ట్రాటెక్ సిమెంటును తీసుకువచ్చి స్లాబ్ కు వాడడం జరిగిందని లబ్ధిదారులు తెలిపారు. ఇంటి స్లాబ్ పగుళ్లు రావడంతో ఇంటి యజమాని అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీకి సమాచారం ఇవ్వడంతో సిమెంటును పరిశీలించి రిపోర్టును అందజేస్తామని తెలిపారు. బాధితులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోగా ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి,హౌసింగ్ ఏఈ రవి, పంచాయతీ కార్యదర్శి హైమావతి ఇంటిని పరిశీలించి అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ సిబ్బందితో మాట్లాడి సిమెంట్ టెస్ట్ చేసిన రిపోర్టులు పంపించాలని వారికి సూచించారు. ఇంటి స్లాబ్ పగుళ్లకు సంబంధించిన సమస్యపై సిమెంటు, ఇసుక శాంపిల్లను టెస్టుకు పంపించి పై అధికారులకు నివేదిక పంపించి బాధితునికి న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న బీసీ నాయకులు
### - టిపిసిసి ఓబిసి వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్



దేవరకద్ర మేజర్ న్యూస్ :..స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గం బిసి నాయకులు.వారితో పాటు పాల్గొన్న సందర్భంగా టిపిసిసి ఓబీసీ వైస్ చైర్మన్ టిసి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశంలోనే మొదటిసారిగా మా తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగనన చేయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆర్డినెన్స్ తీసుకొచ్చారని, ఈ 42 శాతం రిజర్వేషన్ ని కేంద్రం ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర బీసీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అని వారు తెలిపారు....

## లీడర్ల ఉదాసీనతపై కార్యకర్తల మండిపాటు



మద్దూర్ మేజర్ న్యూస్: ఓ రాజకీయ పార్టీకి చెందిన యువ లీడర్ కరదు గట్టిన కార్యకర్త అకాలంగా మరణిస్తే కనీసం ఆ పార్టీకి చెందిన ఒక్క నాయకుడు కూడా అతని కుటుంబాన్ని పరామర్శించక పోవడంపై పలువురు కార్యకర్తలు మండిపడుతున్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం లోని చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సంపుల గుర్నాథ్ రెడ్డి అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జులై 25న హార్ట్ ఎటాక్ తో మృతి చెందాడు. సోమవారం అతని దశదిన కర్మ ఉండగా మరణం పట్ల కొడంగల్ నియోజకవర్గ, మండల స్థాయి పార్టీకి చెందిన ఒక్క లీదరు కూడా పరామర్శించక పోవడం తో వారిపై విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో కార్యకర్తలకు అండగా ఉంటామని గొప్పలు చెప్పిన నాయకులు కార్యకర్తలను విస్మరించినట్ట యిం దని,పలుపార్టీలకుచెందిననాయకులు,పలువురువిమర్శలు గుప్పిస్తున్నారు.

## పాలమూరు ఉపాధ్యాయురాలు శివలీలకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



పాలమూరు మేజర్న్యూస్: జిల్లాకు చెందిన మండికాడి శివలీలప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ నుండి సోషియాలజీ విభాగంలో ప్రొఫెసర్ సునంద పాండే పర్యవేక్షణలో సోషల్ ఇంటెలిజెన్స్:సెల్ఫ్ అవేర్నెస్, సోషల్ కాగ్నిషన్ అండ్ అకడమిక్ అచీవ్మెంట్ (ఎ సోషియో సైకలాజికల్ స్టడీ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఎట్ ఉస్మానియా యూనివర్సిటీ) అనే అంశంలో పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసీం, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామయ్య , సూపర్వైజర్ సునంద పాండే , ప్రొఫెసర్ గణేష్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ పరంధాములు డాక్టర్ శివలీలను బుధవారం ఒక ప్రకటనలో అభినందించారు.శివలీల ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర మండలం హజిలాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ శివలీల ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూనే ప్రముఖ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించడం మా పాఠశాలకు గర్వకారణమని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, గీత, నరేందర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శివలీల పుట్టక ముందే తండ్రి మరణించారు. తల్లి మండికాడి అంజమ్మ కష్టపడి చదివించారు. చిన్న నాటి నుండే చదువులో చక్కటి ప్రతిభ చాటారు. ప్రాథమిక విద్య బండ్లగేరి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనూ, మోడల్ బేసిక్ హై స్కూల్ లో 10 వ తరగతి వరకు, మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ ఇంటర్ చదివి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా పని చేస్తూ, ఓపెన్ డిగ్రీ పట్టా పొందారు. వికారాబాద్ లో టిటిసి పూర్తి చేసి, ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఎంపికయ్యారు. తర్వాత బీఈడీ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి స్థానిక నలంద బీఈడీ కాలేజీ లో బీఈడీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుండి సోషియాలజీ లో పీజీ పూర్తి చేశారు. సోషియాలజీ సబ్జెక్ట్ లో సెట్, నెట్ వంటి పరీక్షలు వ్రాసి అర్హత సాధించారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రస్తుతం సోషియాలజీ డిపార్ట్మెంట్ నుండి పి హెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ అందుకున్నారు. ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు, టీఎన్జీవో నాయకులకు, యూనివర్సిటీ ప్రొఫెసర్ లు రామయ్య , సునంద పాండే , పరంధాములు కు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ



ఉప్పునుంతల మేజర్ న్యూస్: ఉప్పునుంతల మరియు దేవదారికుంట తాండ గ్రామంలో నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పేద కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీసీ సెల్ అధ్యక్షులు మద్ది తిరుపతయ్య గౌడ్, డైరెక్ట్ శ్రీనివాసులు,ఐ ఎన్ టి సి మేకల రామచంద్రయ్య,పాతుల రామచంద్రయ్య సోమ సాలయ్య, పాతుకుల నిరంజన్ స్వామి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామ్ దాస్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాత్రు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చందర్, డీలర్ శంకర్, సీనియర్ నాయకులు రతన్ సింగ్, బాల్ రాం జైపాల్, బాలు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోవింద్ సింగ్, మధు, అఖిల్, రవీందర్ లక్ష్మణ్, రవి, రమేష్ గ్రామ పెద్దలు నీర్య, పాండ్యా, బాల్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఏర్పాటుకై భవనాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి



దేవరకద్ర మేజర్ న్యూస్ : :"దేవరకద్ర మునిసిపాలిటీ కేంద్రంలో నూతనంగా కోర్టు ఏర్పాటు చేయుటకై బుధవారం రోజు పాత ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని జిల్లా జడ్జి పాపిరెడ్డి పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే డబల్ లైన్ కు రైతులు సహకరించాలి



దేవరకద్ర మేజర్ న్యూస్ :మండలంలో రైల్వే లైన్ పక్కన ఉన్నటువంటి మరో రైల్వే డబల్ లైన్ వస్తున్న సందర్భంగా అధికారులు రైల్వే అధికారులు. రైతులకు వివరిస్తూ నేడు బుధవారం జిల్లా అధికారులు ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ మరియు. దేవరకద్ర తహసిల్దార్ కృష్ణయ్య కౌకుంట్ల మండలం తాసిల్దార్. సుందర్ రాజు, అధికారులు కలిసి వెంకటయ్య పల్లి విలేజ్ మరియు కౌగుంట్ల మండల్ పుట్టపల్లి . మండలాలకు సంబంధించి డబల్ రైల్వే లైన్ వెళ్లే పంట పొలాల రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులు సహకరించాలని డబల్ లైన్ వస్తున్న సందర్భంగా ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా చూసుకుంటామని జిల్లా రైల్వే అధికారులు రెవెన్యూ అధికారులు అడిషనల్ కలెక్టర్ మండల అధికారులు. వారికి సూచిస్తూ వివరణ చెబుతూ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారులు రైతులు రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## జోరుగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగుల పంపిణీ



నర్వ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగుల పంపిణీ కార్యక్రమం, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆదేశానుసారం, బుధవారం రోజు నర్వ మండల పరిధిలోని సీపూర్ గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాస్ చేతుల మీదగా, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ మరియు ఇంద్రమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు రంగారెడ్డి, నీలమ్మ, ఆశ బి, ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇండ్ల ప్రొసీడింగులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల కళ ఇప్పుడు నెరవేరుతున్న శుభ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగులు అందుకున్న వారు తొందరగా పనులు ప్రారంభించి, బేస్మెంటు కట్టుకొని మా దృష్టికి తెలిపితే వెంటనే లక్ష రూపాయలు మంజూరు చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. అదేవిధంగా ఇల్లును తొందరగా పూర్తి చేసుకుని మిగతా అమౌంట్ కూడా పొందగలరని కోరారు. ప్రొసీడింగ్ తీసుకొని ఇందిరమ్మ ఇల్లు పని మొదలుపెట్టని వారి ప్రొసీడింగు రద్దు అవుతుందని లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిపి కురుమూర్తి గౌడ్, ఉమార్ ఖాన్, గట్టు రాములు గౌడ్, రామకృష్ణారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్ వెంకటేశం, వివో ఏ సిహెచ్ గోపాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జి వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా డా. రవి కుమార్ నాయక్



**నాగర్‌కర్నూల్ రూరల్ మెజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి డిప్యూటేషన్ పై కూకట్‌పల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారినిగా వెళ్తున్న సందర్భంగా ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ రవికుమార్ నాయక్‌కి బాధ్యతలు అప్పగించారు. డా. స్వరాజ్య లక్ష్మి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా తన పదవీకాలంలో జిల్లాలో చేపట్టిన పలుప్రజారోగ్య కార్యక్రమాలు, వ్యాధి నివారణ చర్యలు, వైద్య సదుపాయాల అభివృద్ధికి తీసుకున్న చర్యలను సిబ్బందితో గుర్తుచేసుకున్నారు. ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ, “జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటానని ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఇంచార్జ్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ రవికుమార్ నాగర్కర్నూల్ జిల్లాకలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## బీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం ఇవ్వడం అన్యాయం

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి**



**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** బీసీ రిజర్వేషన్లలో బీసీలకు తెలవకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం కోత పెడుతున్నదని బీసీలకు పూర్తిస్థాయిలో 42 శాతం ఇస్తే భారతీయ జనతా పార్టీ మద్దతిస్తుందని అందులో 10% ముస్లింలకు కేటాయిస్తే ఎట్టి పరిస్థితుల్లో సమర్ధించమని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నదని వారన్నారు. స్థానిక ఎన్నికల నిర్వహించకపోవడం వల్ల కేంద్ర నుంచి రావాల్సిన 1500 కోట్ల రూపాయలు ఆగిపోయాయని ఆయన అన్నారు. వెంటనే స్థానిక ఎలక్షన్లో నిర్వహించాలని అది కూడా పూర్తిస్థాయిలో 42 శాతం బీసీ అభ్యర్థులే ఉండాలన్నారు. 55 సంవత్సరాలలో ఒక్కనాడు కూడా బీసీని ప్రధానమంత్రిని, ముఖ్యమంత్రి చేసిన పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదన్నారు. అలాంటి ప్రభుత్వాలు బిజెపి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు చిన్నారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు రమణారెడ్డి, నాయకులు బాబు సాగర్, కృష్ణయ్య, శ్రీనివాస్, రాముడు, రమేష్, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగులో డ్రం సీడర్ పద్ధతిని వాడండి : ఏఈఓ అనిల్ కుమార్ సూచన



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** వరిసాగులో అధిక దిగుబడి సాధించాలంటే రైతులు ఆధునిక పద్ధతులను అవలంబించాలని గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి ఏఈఓ అనిల్ కుమార్ రైతులకు సూచించారు. ఆయన ఈరోజు పెద్దకొత్తపల్లి మండలంలోని గంట్రాపల్లిలో రైతుల పొలాలలో పర్యటించి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ మాట్లాడుతూ పాత పద్ధతులతో వరి సాగు చేయడం వల్ల నీటి వృధా చాలా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో డ్రమ్స్ సీడర్ విధానం ఎంతో ఉపయోగకరం. దీని ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని వివరించారు. డ్రమ్స్ సీడర్ పద్ధతి ద్వారా వరి నాటే సమయంలో వరుసల మధ్య ఖాళీలను నిలిపి, డ్రైయిన్, వాటర్ మేనేజ్‌మెంట్‌ను సులభతరం చేయవచ్చని చెప్పారు. ఈ పద్ధతిలో పొలం మధ్యలో వాహనాలు వెళ్లే మార్గాలు ఏర్పాటు చేయడం వల్ల పంట యాజమాన్యంలో సౌలభ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన పరికరాలు, సాంకేతిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు మొగ్గుచూపాలని కోరారు.

## వాల్మీకి భవన నిర్మాణానికి భూమి పూజ



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. వాల్మీకి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి పూనుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్

**- మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతను చూసి సంతృప్తి వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు**





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రో. జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి సరస్వతి అమ్మవారికి పూజ కార్యక్రమము నిర్వహించి హెల్పింగ్ హాండ్స్ వారు 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణి చేస్తున్న కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావుజిహెచ్‌ఎం ప్రతాపరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ నర్సింగరావు హాజరై, వారి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు రత్నసింహారెడ్డి గద్వాల నియోజకవర్గంలోని 3500 మంది పదవ తరగతి విద్యార్థులకు అందజేస్తున్న మెటీరియల్ చాలా ఉపయోగకరంగా, ఈజీగా పాస్ అయ్యే విధానంలో మెటీరియల్ తయారు చేసి అందజేయడం అనేది చాలా ఆనందదాయకమని రత్నసింహా రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జిల్లాలో పాఠశాలను పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలబెట్టాలని చెప్పడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు హాజరై, మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఈ ట్రస్టు అందిస్తున్న సేవలు గ్రామీణ విద్యార్థులు మెటీరియల్ కొనలేని పరిస్థితిలో ఉంటే వారిని దృష్టిలో పెట్టుకొని మంచి మెటీరియల్ తయారుచేసి ప్రతి స్కూలుకు తిరిగి పంపిణీ చేయడం అనేది చాలా అద్భుతమైన విషయమని మెటీరియల్ ను సద్వినియోగపరచుకొని విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత శాతంతో పాస్ కావాలని కోరుకున్నారు. రత్నసింహారెడ్డి మాట్లాడుతూ మా తాత నైబాయి వేమారెడ్డి స్ఫూర్తితో ఈ సంస్థను ఏర్పాటు చేసి గత మూడు సంవత్సరాల నుండి పదవ తరగతి విద్యార్థుల కు మా కుటుంబం తరపున ఈ మెటీరియల్స్ అందజేసి గద్వాల తాలూకా లోని పదవ తరగతి విద్యార్థులు అందరూ కూడా పాస్ కావాలని లక్ష్యంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినామని తెలియజేశారు. జిహెచ్‌ఎం ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని మన తాలూకాలోని విద్యార్థులు పాస్ పర్సెంటేజ్ పెంచడంలో ఈ ట్రస్టు యొక్క కృషి కూడా ఉందని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే టెస్ట్ చైర్మన్ రత్నసింహారెడ్డిని జాయింట్ కలెక్టర్ నర్సింగరావు శాలువాతో సన్మానించడం జరిగింది. అలాగే పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం కిచెన్ షెడ్డు పరిశుభ్రతను మరియు వంటలను పరిశీలించడం జరిగింది. మరియు విద్యార్థుల లైబ్రరీని చూడడం జరిగింది. అలాగే సైన్స్ ల్యాబ్ ను కూడా పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతను చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి నర్సింగ్ రావు జాయింట్ కలెక్టర్, ఎంఈఓ రవీంద్రబాబు, ట్రస్టు చైర్మన్ రత్నసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్‌ఎం ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయ బృందం, సిఆర్పి నర్సింలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ల పై అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడాలి

- **పాలమూరు ఎత్తిపోతల పథకం డిపిఅర్‌ను మరోసారి అధ్యయనం చేయాలి**
- **పార్లమెంట్‌లో బీసీల 42 శాతం బిల్లు ప్రవేశపెట్టాలి**
- **సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి**



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ల అనుమానాలను ప్రజలకు నివృత్తి చేయడానికి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని నిర్వహించిన సిపిఐ 23వ ఆవిర్భావ దినోవత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ కామ్రేడ్ లు ఉంటారని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అయ్యాయని కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు ప్రజా ప్రతినిధులు లేరనే సాకుతో ఆగిపోయాయని అన్నారు. ప్రభుత్వం బీసీలకు ఇస్తామన్నా 42 శాతం రిజర్వేషన్ బిల్లును గవర్నర్ కు పంపడం జరిగిందని అక్కడి నుంచి రాష్ట్రపతికి వెళ్లిందని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశాడు. ఇక్కడ ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా తమ ప్రభుత్వంతో చర్చలు జరిపి బిల్లు ఆమోదం పొందేలా చూడాలని అన్నారు. ఇక పోతే కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆంధ్ర ప్రదేశ్ లో కడుతున్న పోలవరానికి ఏవిధంగా అయితే నిధులు ఇచ్చారో ఇక్కడ కడుతున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని అలాగే ప్రాజెక్ట్ కి జాతీయ హోదా కల్పించాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ పై మరోసారి డీపీఅర్ పరిశీలన చేయాలని ప్రాజెక్ట్‌కి నీళ్ళు లోపలి నుంచి తీసుకో వలసి ఉండేదని కానీ మిగులు జలాలు ఎత్తి పోసే విధంగా ప్రాజెక్ట్ రూపకల్పన జరిగిందని అసలు నీళ్లు వస్తాయో లేదో అనే అనుమానం కూడా ఉందన్నారు. కేసీఆర్ పాలమూరు ప్రాజెక్ట్ ను కుర్చీ వేసుకొని కడతానని తనేమో ఫామ్ హౌస్ లో పెద్ద కుర్చీ వేసుకొని కూర్చున్నాడని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ లన్ని పూర్తి చేయాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అక్రమాలు జరిగితే ఎంత వారైనా సరే శిక్షించాలని అన్నారు. సినీ కార్మికుల సమస్యల పై తమ కామ్రేడ్ లు పోరాడుతారని అన్నారు. కానీ ముఖ్య మంత్రి కానీ సినీ పరిశ్రమ పెద్ద చిరంజీవి కానీ కలుగ జేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ, జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, మాజీ జిల్లా కార్యదర్శి పరమేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సురేష్, రాము, అల్వాల్ రెడ్డి, గోవర్ధన్ , కృష్ణ యాదవ్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి ఫయాజ్, జడ్చర్ల సభ్యులు రాజు దేవానంద్, కలీం, పద్మావతి, గోపాల్ నాయక్, ఆంజనేయులు, అమర జ్యోతి, శ్రీనివాసులు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిపై అధికారులుకు స్పష్టమైన ఆదేశాలిచ్చిన జిల్లా కలెక్టర్



**నాగర్‌కర్నూల్,మేజర్‌న్యూస్:** అధునాతన సదుపాయాలతో రూపురేఖలు, వేగంగా సాగుతున్న అభివృద్ధి పనులు, నిర్మాణపనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులతో కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనులపై బుధవారం సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికి కొనసాగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ తన ఛాంబర్ లో జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్, ఇంజనీర్లు పాల్గొన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు కొనసాగాల్సిన అవసరముందని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల ద్వారా గ్రామ రూపురేఖలు మారాలన్నదే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి తేడా ఉండకూడదని, ప్రతి పని ప్రామాణికంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి అన్ని శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రోడ్లు, నీటిపారుదల, విద్యుత్, ఆరోగ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సోలార్ విద్యుదీకరణ, మిషన్ భగీరథ వంటి రంగాల్లో పనుల వారిగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ దేశ నాయక్, వివిధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
7 ఆగష్టు 2025

## నవజాత శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారం : పంచాయతీ కార్యదర్శి పవిత్ర



**బిజినపల్లి మేజర్ న్యూస్:** అప్పుడే పుట్టిన నవజాత శిశువుకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారమని పంచాయతీ కార్యదర్శి పవిత్ర అన్నారు బుధవారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని మూడు అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీ వెంకటేశ్వర్లుతో కలిసి ఆమె పాల్గొని గర్భిణి బాలింత కిశోర బాలికలకు అవగాహన కల్పించారు తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టుకోవడం వల్ల అనేక పోషకాలు కలిగి బిడ్డ ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాధమ్మ విజయలక్ష్మి సుమతి ఏఎన్ఎంలు కళావతి ఆశా కార్యకర్తలు కవిత శారద మల్లిక అంగన్వాడి హెల్పర్స్ పద్మ పార్వతమ్మ రావేపు విద్యార్థినిలు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్‌లో చదువుకున్న విద్యార్థులు రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు రాఖీ సింబల్‌తో కూర్చోవడం జరిగింది. రాఖీ పండుగ శుభాకాంక్షలు విద్యార్థులు ఒకరికొకరు తెలియజేసుకున్నారు. అదేవిధంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆధ్వర్యంలో రక్షక్ బంధం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రాఖీలు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి, ప్రధానోపాధ్యాయురాలు సుహార, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రజలు తమఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డబ్బాల్లో వేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని జడ్చర్ల మున్సి పల్ కమిషనర్ లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డితో కలిసి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఇండ్ల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింప చేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల మందును స్ప్రే చేయించారు. కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడు తూ ఇళ్ల మధ్య మురుగునీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, కొబ్బరి బొండాలు, నీటి తొట్టిలు, పాడైపోయిన టైర్లలో మురుగునీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. వాటిలో ఎక్కడైనా సమస్య ఉంటే మున్సిపల్స్ ఇబ్బందిని కానీ, తనను కానీ సంపాదించాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికీ, కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే : త్వరలో భూమి పూజ

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భవనాలు మరియు సబ్ స్టేషన్ల నిర్మాణాలకు సుమారు 35 ఎకరాల భూమి కేటాయిస్తూ జిఓలు జారీ చేసింది. మండలాలకు సంబందించిన విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం కోసం, విద్యుత్ గోదాముల కోసం, విద్యుత్ పరికరాల సబ్ స్టోర్, గిడ్డంగుల నిర్మాణం కోసం, పిఎసిఎస్ భవన నిర్మాణం, వరి కొనుగోలు కేంద్రం నిర్మాణం, బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం, జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం, డి పీ ఓ /ఆర్‌టిఓ/ యువ్‌ఓ భవన సముదాయం, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఇటిఐ) భవన నిర్మాణం, 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం 33/11కేవ్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసంభూములను కేటాయించారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కీ, జిల్లా మంత్రులకు, సంబంధిత మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే. త్వరలోనే ఆయా కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థము అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### - ఆదివాసీ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు
### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** గిరిజనుల ఆచారాలు, సంప్రదాయాలు, జీవన విధానాన్ని ప్రతిబింబించేలా, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులును ఆదేశించారు. బుధవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఇంచార్జ్ పిఓ ఐటీడీఏ రోహిత్ గోపిడి, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు సంబంధిత అధికారులు, చెంచు నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాన్ని నిర్వహించాలని, గిరిజన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అచ్చంపేట పట్టణ కేంద్రంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని అధిక సంఖ్యలో చెంచులు ప్రజలు, ఉద్యోగులు సుమారు 1000 మందితో జరిగే ఈ సభకు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరుకానున్నారు. ఆదివాసీ దినోత్సవాన్ని భాగంగా ఆదివాసీ ప్రజల భాగస్వామ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయా సంఘాలకు సూచించారు. ఇందులో ఆదివాసి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులను సన్మానించనున్నారు. అదేవిధంగా, ఆదివాసీ సంఘాల సమన్వయంతో ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గిరిజన ఆదివాసి చెంచుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగం తరపున చెంచుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వారికి తెలిపారు. చెంచుల పెంటలవారీగా సమస్యలను కలెక్టర్ దృష్టికి చెంచు నాయకులు తీసుకొచ్చారు. చెంచుగూడెంలో ఉన్న చెంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆదివాసి గిరిజన చెంచు సంఘాల నాయకులు గురువయ్య, శ్రీనివాసులు, పెద్దిరాజు, నాగరాజు, పద్మ, రాములు, వెంకటస్వామి, లింగస్వామి, హనుమయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల తెలంగాణ ఇంకా రాలే..!

### - ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య
### - తిమ్మసనీపల్లిలో ఘనంగా వేడుకలు తెలంగాణ ఉద్యమకారులకు సన్మానాలు
### - తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ అర్బన్‌న్యూస్:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు తెలంగాణ ఇంకా రాలేదని ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కే బ్రహ్మయ్య అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తిమ్మసానిపల్లి లోని తన నివాసంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవా సమితి ఏర్పాటు చేశాక ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జయశంకర్ ఆశయాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సగభాగం మాత్రమే అభివృద్ధి జరిగిందని విపరీతమైన హామీలు ఇచ్చారని ఆ హామీలను నెరవేర్చడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాకముందు ఒకలాగా వచ్చాక ఒకలాగా ప్రవర్తిస్తోందన్నారు. ప్రతి ఒక్కరం హక్కుల కోసం పోరాడదాం అన్నారు విద్య ఉపాధి విషయాలలో నిర్ణయాలు సరిగా లేవన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫలాలు ఎవరికి అందడం లేదన్నారు 33 జిల్లాలలో అన్ని పథకాలు అమలు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమ సంఘం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. ప్రస్తుతం ఉన్న కొన్ని సంఘాలు రాజకీయాల వైపు ప్రయాణం చేస్తున్నాయని వెల్లడించారు. గ్రామాలను ప్రజాప్రతినిధులు దత్తత తీసుకోవాలన్నారు. అన్ని ఫలాలు అందరికీ అందాలన్నదే ప్రొఫెసర్ జయశంకర్ లక్ష్యం అన్నారు. బ్యాంకులు ఇట్లాంటి షూరిటీలు లేకుండా లోన్స్ ఇవ్వాలని దానికి మీడియా సహకారం కూడా కావాలన్నారు కార్మికులకు న్యాయం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి అన్నారు. తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ కామెంట్స్ సాధించుకున్న తెలంగాణలో ఊహించిన తెలంగాణ ఏర్పడలేదని అది ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు విరుద్ధమని తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ అన్నారు. ఆచార్య జయశంకర్ తొలిదశ మలిదశ ఉద్యమాలలో విస్తృతంగా పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గెలవనరుల దోపిడీ జరుగుతుందని తెలంగాణ రాక మునుపు కూడా ఇదే రకమైనటువంటి దోపిడీ జరిగిందన్నారు. తెలంగాణలో ఒక్క ఎకరా కూడా ఎండ కూడదన్నదే జయశంకర్ లక్ష్యం అని వెల్లడించారు. యువత ఉద్యోగాలు లేక జీవిస్తున్నారని తెలంగాణ యువత ఉద్యమంలో ముందున్నారని శ్రీకాంత్ ఆచారి పోలీస్ కృష్ణయ్య త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. వారి త్యాగాలు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతగానో ఉపయోగపడ్డావని అన్నారు. రాజకీయంగా ఒత్తిడి తెచ్చి రాజ్యాంగబద్ధంగా తెలంగాణ సాధించుకోవడంలో ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప పాత్ర పోషించారన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తీసుకురావాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రోత్సాహకాలు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలన్నారు. బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని అప్పుడే జయశంకర్ ఆత్మకు శాంతి చేకూరుతుందన్నారు.

# ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ పాటించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఉయ్యాల వాడలోని మహాత్మ జ్యోతి బాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆకస్మిక తనిఖీ చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో గతంలో అస్వస్థకు గురైన విద్యార్థుల ఆరోగ్య వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. గురుకుల పాఠశాలలో ప్రస్తుతం మెస్ కమిటీతో భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. బియ్యాన్ని పరిశీలించి, బియ్యం స్టాక్ రిజిస్టర్‌ను చెక్ చేశారు. వంటకు వాడే బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని వంట ఏజెన్సీకి కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలో చదువులు, వసతులు, సమస్యల ం తదితర అంశాలను కలెక్టర్ తన పర్యటనలో నిశితంగా పరిశీలించారు. వంట శాలను సందర్శించి విద్యార్థుల కొసం వండిన ఆహార పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను సందర్శించి నిల్వచేసిన సరుకులను పరిశీలిస్తూ నాణ్యమైన సామగ్రిని తెప్పించుకోవాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సామర్థ్యాలను పరీక్షించి కలెక్టర్ సూచనలు సలహాలను అందజేశారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థినులను గమనిస్తూ ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల ఆరోగ్యం వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులో విద్యార్థులతో మాట్లాడారు. మెనూ బోర్డ్‌ను పరిశీలిస్తూ భోజనం ఎలావుంది? మెనూ ప్రకారంగా పెడుతున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరు పాఠశాలలో ధైర్యంగా ఉండాలని, 100 శాతం హాజరు నమోదు ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యాపరంగా ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగ పరచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువులో చక్కటి తెలివితేటలు,ఏదైనా సాధించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని వారి సామర్థ్యాలకు పదును పెట్టి ఉత్తమ విద్యా బోధన అందించినట్లయితే భావి భారత పౌరులుగా సమాజం గర్వించే విధంగా ముందుకు పోతారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థినీలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ నరసింహారెడ్డి



దేవరకద్ర మేజర్ న్యూస్ : దేవరకద్ర మండల కేంద్రంలోని బుధవారం నాడు జాయింట్ కలెక్టర్. నరసింహారెడ్డి దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వారు ఓపీ, ఐపీ సేవలు మరియు ప్రసూతి కేసుల గురించి వివరంగా అడిగి. తెలుసుకున్నారు. ఫార్మసీ స్టోర్, లేబర్ రూమ్, ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. వైద్య, పారామెడికల్ సిబ్బందితో పాటు రోగులతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించి, అవసరమైన ఔషధాలు మరియు డయాగ్నోస్టిక్ సౌకర్యాల అందుబాటును సమీక్షించారు. హాస్పిటల్‌కి వచ్చే పేషెంట్లకు తాగునీటి సౌకర్యం అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచి ఏర్పాటు చేయాలని. సూచించారు. బయట వాతావరణం మొక్కలు కూడా చాలా బాగున్నాయి ఇంకా నీటుగా పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి. శరత్ చంద్ర పరంకుశం వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారం ప్రక్రియ వేగవంతం చేయాలి

### - అదనపు కలెక్టర్ రెవెన్యూ కిమ్య నాయక్



గోపాలపేట మేజర్ న్యూస్: భూభారతి దరఖాస్తుల పరిష్కారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ కిమ్య నాయక్ ఆదేశించారు బుధవారం అదనపు కలెక్టర్ గోపాలపేట ఏదుల మండలాల్లోని తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా భూభారతి ఫైలను రిజిస్ట్రేషన్ పరిశీలించారు తిరస్కరించిన దరఖాస్తులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు రికార్డు రూమును సందర్శించిన అదనపు కలెక్టర్ రికార్డుల నిర్వహణ భద్రపరచడం సక్రమంగా నిర్వహించాలని తాసిల్దార్ కు సూచించారు ముందు గోపాల్పేట అనంతరం ఏదుల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తనిఖీ చేశారు సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు పెండింగ్ ఉన్న భూభారతి దరఖాస్తులను నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పాండు నాయక్ ఏదుల తహసిల్దార్ మల్లికార్జున్ డిటి తిలక్ రెడ్డి ఉన్నారు.

## అందరి దృష్టి స్థానిక సంస్థల ఎన్నికలపైనే అధికార పార్టీతో పాటు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడా

### - కన్ఫ్యూజన్లో వివిధ పార్టీల కార్యకర్తలు

### - ఎవరు ఏ పార్టీకి సపోర్టుగా నిలుస్తారో తెలియని పరిస్థితి.?



కేటిదొడ్డి మేజర్‌న్యూస్: మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు కార్యకర్తలు కన్ఫ్యూజన్లో ఉన్నట్టు సమాచారం. గతంలో అధికారంలో ఉన్న పార్టీతోపాటు ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ నాయకులకు సైతం అర్థం కాని పరిస్థితి నెలకొంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు కత్తిమీద సామే అన్నట్టుగా కనబడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా పార్టీల నాయకులు ఎన్ని స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉందని లెక్కలు వేసుకుంటున్నట్టు తెలుస్తోంది. దానికి తగ్గట్టుగా కార్యాచరణ మొదలు పెట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ ఎన్ని స్థానాలు గెలుపొందే అవకాశం ఉందని వేచి చూడాల్సి ఉంది.

## కల్వకుర్తి ఆర్డీవోగా మోదుగు పూర్ణ జనార్ధన్ రెడ్డి



కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి ఆర్డీవో గా బుధవారం మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీవో ను పలువురు తహసిల్దార్లు పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు, రెవెన్యూ డివిజన్ పరిధిలోని రైతుల భూ సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి, వెల్దండ, చారకొండ, తహసిల్దార్లు ఇబ్రహీం, కార్తీక్ కుమార్, సునీత, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన నాగర్‌కర్నూల్ విద్యార్థులు



నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్: నేడుజరగబోయే రాష్ట్ర స్థాయికి ఎంపికైన నాగర్‌కర్నూల్ జిల్లా ధ్యాన్‌చంద్ లక్ష్యం ఫిజికల్ ఫిట్నెస్ అకాడమీ విద్యార్థులు ఆగస్టు 07వ తారీఖున నేషనల్ జావెలిన్ డేను పురస్కరించుకుని జనగాం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 4వ నేషనల్ జావెలిన్ డే సెలబ్రేషన్స్ %ద% కిడ్స్ అథ్లెటిక్స్ మీట్‌ను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా ధ్యాన్‌లక్ష్యం చంద్ ఫిజికల్ ఫిట్నెస్ అకాడమీ రాష్ట్ర స్థాయికి ప్రతిభ చాటినట్లు కోచ్ రాణా మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కోచ్ రాణామల్లేష్ విద్యార్థులను ప్రతిరోజు ఉదయం సాయంకాలం అథ్లెటిక్స్‌లో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తూ అద్భుతమైన సామర్థ్యాలు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటుతూ మట్టిలోని మాణి క్యాలను తీర్చిదిద్దుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మా పిల్లలు మా ఆరోగ్య మైన శరీరం దృఢమైన ఉత్సాహం గా చదు వులో చురుకుదనం రాణిస్తున్నారు మరి యు మొబైల్‌కు టీవీకి దూరంగా ఉంటు న్నారు క్రీడా మైదానంలో మా పిల్లలు విద్యార్థులతో స్నేహపూర్వకంగా కలసి మెలసి ఉంటున్నారని తెలిపారు రాష్ట్రస్థా యికి ఎంపికైన విద్యార్థులకు అభినంద నలు తెలుపుతున్నాము అని తెలిపారు. అండర్ - 8 ఈ భాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో మేధాన్ష్ అండ్ - 8 ఈ భాగంలో స్టాండింగ్ బ్రాడ్ దీపక్ రాయి, అండర్ -10 ఈ భాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో శ్రీనాథ్, అండర్ -10 ఈ భాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో నేహా, అండర్ - 10 ఈ భాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో యక్ష, అండర్ -10 ఈ భాగంలో స్టాండింగ్ బ్రాడ్ జంప్ కనిష్క, అండర్ - 12 లో 60 మీటర్ల పరుగు పందెంలో అభినవ్ రెడ్డి. పాల్గొంటారని తెలిపారు.

## జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

### - కృత్రిమ కొరతలు సృష్టిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్: వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని కిసాన్ మిత్ర ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. యూరియా నిలువలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్‌లోనిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారి ఆంజనేయులు గౌడ్‌ను సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నా యని, ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటిక ప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షిం చాలని కలెక్టర్ వ్యవసాయాధికారికి సూచించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఏపీ, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.

## గ్రామ కంఠం భూమిని కాపాడాలని కాలనీవాసుల ఆందోళన

### - స్థలాన్ని పరిశీలించిన కమీషనర్



జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 1, 2వ వార్డులలో ఉన్న గ్రామ కంఠం భూమిని కాపాడాలని కోరుతూ కావేరమ్మపేట లో కాలని వాసులు ఆందోళన చేపట్టారు. గ్రామ కంఠం నల్ల రాళ్ల భూమిలో కొందరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోయడంతో కాలనీల వాసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా గ్రామ కంఠం భూమి గా ఉన్న నల్ల రాళ్ళలో కావేరమ్మ పేటకు చెందిన ప్రజలు బహిర్భూమికి వెళ్లే వారని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న గ్రామ కంఠం నల్ల రాళ్ల ప్రాంతాన్ని చదును చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం కోసం కొందరు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. కాలని వాసుల ఆందోళన విషయం తెలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి అక్కడికి లు అక్కడికి చేరుకొని స్థలానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. కాలని వాసుల ఆందోళన తో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని నిలిపి వేయాలని న్ా చించారు. విచారణ పూర్తి అయ్యే వరకు గ్రామ కంఠం భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టవద్దని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశీలించి చర్యలు చేపడతామని అన్నారు. గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ కావేరమ్మ పేటలో గ్రామ కంఠం భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దు రాళ్ళు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేయించాలని, గ్రామ ప్రజల ప్రయో జనార్థం గ్రామ కంఠం భూమిలో పార్కు లు ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రయోజనార్థం వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బుక్క మహేష్, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, నాయకులు కోనేటి నరసింహులు, పాలాది రామ్మోహన్, చింతకుంట లక్ష్మణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



ధరూర్ మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో నూతన పునరావాస కేంద్రంలో (ఆర్ %ద%ఆర్ సెంటర్) చాకలి హనుమంతు కు సంబంధించిన నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు ధరూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి టెంకాయ కొట్టి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టెం పురుషోత్తం రెడ్డి,మాజీ మాజీ సర్పంచులు తిమ్మప్ప, అంపన్న, శ్రీనివాస్ రెడ్డి,రంగన్న గౌడ్, బాలు, నర్సింహులు, రంగస్వామి, వెంకటేష్, రాముడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి ధాన్యం బోనస్ ఇవ్వాలని రాస్తారోకో

హన్వాడ ,మేజర్ న్యూస్ : రైతులకు వరి ధాన్యం బోనస్. సకాలంలో ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని. 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని. మిషన్ భగీరథ ముందు నాణ్యతగా రావడం లేదని. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హన్వాడ మండల కేంద్రంలో తాండూర్ మహబూబ్నగర్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం సరిగా ఉన్నప్పటికీ విద్యార్థులకు త్రాగునీరు సదుపాయం సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులందరూ వారి సమస్యలు వివరించడం జరిగిందని అలాగే విద్యార్థులకు పాఠశాలలో గత మూడు నెలల నుంచి నీళ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి సమస్యలను పరిష్కరించాలని %వీజూర% భాస్కర్ రెడ్డి ని కోరారు . అనంతరం అక్కడున్న సమస్యలను చూసి నీటి కొరతను త్వరలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తాం అక్కడ ఉన్న వాటర్ ని ఎంఈఓ తాగారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టిస్తాం విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడొద్దు అని విద్యార్థులకు ఏబీవీపీ నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ కుమార్, జిల్లా కేలో భారత్ కన్వీనర్ రమేష్, కళాశాల ప్రెసిడెంట్ శివ, శివ, రమేష్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రితికా బజాజ్‌కు పిహెచ్డీ పట్టా



మహబూబ్‌నగర్ పియూ మేజర్‌న్యూస్: బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్ర విభాగంలో విశ్రాంత ఆచార్య బుఖ్య రాజరత్నం మాజీ ఉపకులపతి, పాలమూరు విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో "తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి ఎంపిక చేయబడిన హైదరాబాదులోని బస్సు డిపోల పనితీరుపై రితిక బజాజ్ పరిశోధన చేసి పిహెచ్డీ సమర్పించినారు. రితిక బజాజ్ వారి భర్త డాక్టర్ దీపక్ వాగ్రే సహకారంతో 20 సంవత్సరములు బాబు ఉన్నప్పటికీ ఉన్నత చదువులు చదవాలని కోరికతో ఎం కామ్, ఎంబీఏ, బి.ఎడ్, ఏపీ సెట్ మరియు పీహెచ్డీ పూర్తి చేసినారు. రితిక బజాజ్ వివాహమనంతరం పై చదువులు చదవడానికి కుటుంబ సభ్యులు ఎంతగానో సహకరించారని ముఖ్యంగా వారి భర్త యొక్క సహకారము వల్లనే ఈరోజు ఈ స్థాయికి చేరుకోగలిగానని ముఖ్యంగా అన్నారు. వారి తల్లిదండ్రులు ఎంతో ప్రేరణగా నిలిచినందుకు వాళ్లకి ఎప్పటికీ కృతజ్ఞురాలునని అన్నారు. ఈ సందర్భంగా రితిక బజాజ్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు రిజిస్టర్ పాలమూరు విశ్వవిద్యాలయం మరియు డాక్టర్ ప్రవీణ పరీక్షల నియంత్రణ అధికారి పాలమూరు విశ్వవిద్యాలయం, ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ డాక్టర్ రాజకుమార్ వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి, డాక్టర్ అనురాధ రెడ్డి ,అదనపు పరీక్షల నియంత్రణ అధికారి, ఈ రంగప్ప, ఎం సురేష్, డాక్టర్ ఎం వెంకటేష్ అధ్యాపకులు ఆమెను అభినందించినారు.

## ప్రజా భద్రత-పోలీసుల బాధ్యత



నవాబుపేట్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో బుధవారం ప్రజాభద్రత పోలీసుల బాధ్యత అనే కార్యక్రమాన్ని పోలీస్ కళాబృందాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై విక్రమ్ హాజరై మాట్లాడుతూ ప్రజలందరూ ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని, దోపిడి దొంగతనాలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు .ఓవర్ స్పీడ్,ఓవర్ లోడ్‌తో వాహనాలు వెళ్ళకూడదన్నారు.డ్రంకెన్ డ్రైవ్ చేయరాదన్నారు.గ్రామంలోని సమస్యలు,ఆస్థి నేరాలు,నివారణ గురించి,సైబర్ మోసాల గురించి,ఇసుక అక్రమ రవాణా,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి,మహిళలు,బాలబాలికలపై జరిగే నేరాలు,ఇతర చట్టాలు,శిక్షలు గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాజాత బృందం,మండల పోలీసు బృందం,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

**- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ**



అచ్చంపేట మేజర్‌న్యూస్: బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ అన్నారు ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి సచార్ కమిటీ ఇచ్చిన రిపోర్టు వివిధ కమిటీలు ఆనాడు పేదలను గుర్తించి మన భారతదేశంలో ఉన్నటువంటి నిరుపేదలను కూటికి లేని వారిని గుర్తించి సచార్ కమిటీ ఒక నివేదిక ఇచ్చిందని అన్నారు. ముస్లిం మైనారిటీలు అత్యంత దీనమైన స్థితిలో ఉన్నారని, ఆలోచనతో రిపోర్టులు కూడా ఇచ్చారని కేంద్ర ప్రభుత్వానికి ఆనాడు నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చారని, ఈ సచార్ కమిటీ ఇచ్చిన నివేదికను ఆధారంగా తీసుకొని నిరుపేద ముస్లింలను నరేంద్ర మోడీ సీఎం గా ఉన్నప్పుడు వాస్తవాలను గ్రహించి ఇది నిజమేనని నమ్మి బీసీ బీలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆనాడు చేర్చడం జరిగిందని. ఇదే విధంగా కొన్ని రాష్ట్రాల్లో నిరుపేద ముస్లింలు బీసీ బీలో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా నిరుపేద ముస్లింలు బీసీ బీలో ఉన్నారని, కొత్తగా చేర్చేది లేదని అన్నారు. ఇది పాత కథనే ఈ పాత కథను ఆధారంగా తీసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని. కొత్తగా బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా అయినప్పటినుండి తెలంగాణ రాష్ట్ర మంత్రులు కానివ్వండి కార్యకర్త కాడి నుండి ఎమ్మెల్యేలు ఎంపీలు బిజెపికి సంబంధించిన వాళ్ళందరూ కూడా ముస్లింలకు ఇచ్చేదే లేదు అని ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలను చూపించి యావత్ బీసీలకు అన్యాయం చేస్తున్నారని, తప్పకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని లేనిపక్షంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచన తీసుకొని అచ్చంపేటలో పెద్ద ఎత్తున బీసీలను కలుపుకొని, ముస్లిం మైనారిటీ పెద్ద ఎత్తున ఒకరోజు దీక్ష చేస్తామన్నారు కేంద్రం కదిలి వచ్చే విధంగా దీక్ష ఉంటుందని,అచ్చంపేట పట్టణంలో పెద్ద ఎత్తున ఒకరోజు దీక్ష చేస్తామని హెచ్చరించారు కొట్లాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్ళ తప్ప అన్న చందంగా మా సత్తా చూపిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు ఉస్మాన్ పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు ఉల్లంగించొద్దు : చారకొండ ఎస్ఐ శంషుద్దీన్



చారకొండ: మేజర్ న్యూస్ : వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని చారకొండ ఎస్ఐ శంషుద్దీన్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ వాహనాలకు సంబంధించిన పలు పత్రాలను వెంట ఉండాలన్నారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వకూడదన్నారు. ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను తరలించొద్దని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టాలని అన్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ తిరుమలరావు పిసీలు ప్రశాంత్, శేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఉండాలి సామాజిక భద్రతా పథకాలను వినియోగించుకోవాలి. వనపర్తి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్



మదనాపురం మేజర్ న్యూస్: మదనాపూర్ మండలం గోవింద హళీ గ్రామం లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి మరియు సామాజిక భద్రతా పథకాలను వినియోగించుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపిఎం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉంటే అందరూ కూడా కుటుంబాలతో సంతోషంగా ఉండవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మీయొక్క వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియచేయకూడదని తెలియజేశారు. ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొకరిసోర్స్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ మస్తానయ్య మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పియంయస్‌బివై పీఎంజెజెబివైఎఫ్‌జె మీరందరూ తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ దినేష్ మాట్లాడుతూ బ్యాంకులను అందించేటువంటి లోన్స్ ఉపయోగించుకొని ప్రజలందరూ కూడా ఆర్థికంగా బలోపేతం చెందాలి అని తెలియజేశారు. చివరిగా పంచాయతీ సెక్రటరీ భార్గవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మా గ్రామంలో నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రజలందరూ కూడా బ్యాంకింగ్ సేవలు వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం చెందాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# సంపూర్ణత అభియాన్‌లో విశిష్ట ప్రదర్శన



ధరూర్ మేజర్ న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో జరిగిన "సంపూర్ణత అభియాన్"లో మూడు కీలక సూచికలపై 100% ప్రదర్శనతో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందింది. ఈ గౌరవాన్ని పురస్కరించుకుని, 2025 ఆగస్టు 2న రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కాపర్ మెడల్‌ను ప్రదానం చేశారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ గట్టు మండల అభివృద్ధి పట్ల ఇది ఒక గర్వకారణమైన ఘట్టం అని మాజీ ఎంపీపీ పేర్కొన్నారు.గట్టు మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో ఆరు నుండి పదవ తరగతి వరకు మాత్రమే వసతి ఉండేందుకు వీలు ఉన్నది హాస్టల్‌కు సంబంధించి విద్యార్థులు చాలా తక్కువగా ఉన్నారు. కావున గట్టు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో దాదాపు 320 మంది ఉంటారు చుట్టుపక్కల ఉన్న గ్రామాల విద్యార్థులు కళాశాలలో చదవుతున్నారు కావున ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాస్టల్ వసతి అవకాశం కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్కి వినతిపత్రం ద్వారా కోరడం జరిగినది.మరియు రేపటినుండి జరగబోయే టీచర్ల ప్రమోషన్స్‌లో కూడా గట్టు మండలానికి సంబంధించి ఎక్కడైతే ఖాళీలు ఉన్నాయో అక్కడ పూర్తిస్థాయిలో టీచర్లను భర్తీ చేయాలని కలెక్టర్‌ని కోరడం జరిగినది అదేవిధంగా చిన్నోనిపల్లి ఆర్ఎన్ఆర్ సెంటర్లో పాఠశాల భవన నిర్మాణం పనులు ఆగిపోయి పిల్లలు చదువుకోవడానికి పాఠశాల లేక షెడ్డు కింద చదువుకుంటున్నారని ట్రాన్స్ఫార్మర్ల కొరత ఏపీ స్విచ్చు లేక గ్రామంలో తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కనుక విద్యుత్ సమస్య తీర్చాలని కలెక్టర్ కి దృష్టికి తీసుకోవచ్చు సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.

## ఘనంగా గద్దర్ వర్ధంతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గద్దర్ చేసిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, గద్దర్ సోషల్ మీడియా ఇన్చార్జి పర్షపాకుల శేఖర్, జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్, నాయకులు గోపాల్, రాజేందర్, రమేష్ చారి, గోరటి శ్రీను, సైదులు యాదవ్, ఆంజనేయులు, కళాకారులు డిండి చింతపల్లి బొల్లె జగన్, కృష్ణయ్య, యువ నాయకులు పడకండి వెంకటేష్, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండల కేంద్రంలో బుధవారం రోజున 13,14వ వార్డు ఇన్చార్జిలు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆర్ శ్రీధర్ మాట్లాడుతూ అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆశీస్సులతో మండల కేంద్రంలోనే కాక నియోజకవర్గంలో చాలామంది పేద ప్రజలు గూడు లేని ప్రజలకు గూడునిచ్చి ఉచితంగా సన్న బియ్యం ఇప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని నిరూపిస్తున్నారు, ఎవరికైతే ఇల్లు రాలేదని బాధపడుతున్నారో వారు బాధపడాల్సిన అవసరం లేదని ఇది ప్రజా ప్రభుత్వమని రెండో విడతలో ప్రతి ఒక్కరికి ఇల్లు వస్తయని అంతవరకు ఓపిగ్గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ఇంచార్జ్ కే జయన్న, 14వ వార్డు ఇన్చార్జ్ వీరేష్, వెంకన్న, భాను, సాయి కాలనీవాసులు మహిళలు ఉన్నారు.

## ఈనెల11న నట్టల నివారణ కార్యక్రమం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ఈనెల 11వ,తేదీన మండల వ్యాప్తంగా నట్టల నివారణ కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా,బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొత్తం 9,531మందికి 1-19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లలందరికీ నట్టల మందును అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్,తహసీల్దార్ శ్రీనివాస్,మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్,ఎంఈఓ నాగ్యా నాయక్,ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహా సంపర్క్ అభియాన్ లో బీజేపీ ఇంటింటి ప్రచారం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని శివాజీ నగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలు అవుతున్న పథకాలపై ప్రజలకు సమాచారం అందిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, మాజీ మండల అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు ఆశప్ప, రఘు గురు స్వామి, రణవీర్, రోషనప్ప, శాంత్ కుమార్ గౌడ్, జి. హనుమంతు, తిమ్మప్ప, బూత్ అధ్యక్షులు నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ.



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమై కోయిల కొండ లో నీ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డుల ప్రతి పత్రాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కోయిలకొండ లో ఉన్న మూడు రేషన్ షాప్ ల లబ్ధిదారులకు పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్. మాజీ ఎంపీటీసీలు జగన్ గౌడ్. అధికారి నర్మదా. పంచాయతీ కారదర్శి రమేష్. డీలర్లు. ఆనంద్ గౌడ్. కోమటి రాము. ఆరిఫ్. నాయకులు నాగరాజు. రామస్వామి. శ్రీనివాసులు. కేశవులు. రాఘవేందర్ గౌడ్. రాజు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభం.



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రం గురుకుంట గ్రామాల మధ్య ప్రధాన రహదారికి పక్కనే ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభం,ఈ రహదారిపై రోజుకు కొన్ని వేల మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఎలాంటి నష్టం వాటిల్లకముందే విద్యుత్ అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ.

**- ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్,జోగులాంబ గద్వాల జిల్లా ఎగ్జిక్యూటివ్ రత్నమయ్య.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జీవీకే ఈ.ఎం.ఆర్.ఐ 108 ఇటిక్యాల అంబులెన్స్ లను ఉమ్మడి ప్రోగ్రాం మేనేజర్ రవి కుమార్,జోగులాంబ గద్వాల జిల్లా ఎగ్జిక్యూటివ్ రత్నమయ్య ఆకస్మికంగా బుదవారం తనిఖీలు చేశారు. అనంతరం అంబులెన్స్ లోని వివిధ పరికరాలను,వాటి పని తీరును,మందులను పరిశీలించారు. కాల్ వచ్చిన వెంటనే 108 సిబ్బంది స్పందించి సేవలను అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఏం.టీ. మహేష్,పైలట్ ప్రభు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రెండు లక్షల 25 వేలు ఎల్ ఓ సిఎమ్మెల్యే

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఈదమ్మ గడ్డ కాలనీకి చెందిన పసుపుల విజయ్ కుమార్ అనారోగ్యంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రెండు లక్షల 25 వేలు ఎల్ ఓ సి మంజూరు చేయించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ విషయాన్ని ఉమ్మడి మండలాలు ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మెరుగైన వైద్యం కోసం మంజూరు చేయించారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షులు నానా చేసి చంద్రశేఖర్ కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్ వెంకటయ్య మేస్త్రి బాలయ్య శ్రీశైలం బాలయ్య తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోల్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన పబ్బతి బాలయ్య అనారోగ్యంతో మృతి చెందాడంతో ఆ కుటుంబానికి కరోల్ల స్వప్న భాస్కర్ స్పందించి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో గొల్ల పుల్లయ్య యాదవ్ యాప చెట్టు ఓంకార్ యంగర్గళ్ళ బాలచంద్రి ధన్వాడ నాగరాజు శ్రీశైలం నాగన్న కురుమయ్య బాలస్వామి రాజశేఖర్ తదితరులున్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్




**మద్దూరు మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం రోజు సైబర్ జాగృత దివాస్ సందర్భంగా మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలకు మాటల ద్వారా నాటకాల రూపంలో సైబర్ నేరాల పైన అవగాహన కల్పించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష. ఎస్సై మాధవరెడ్డి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్ఐ తెలిపిన వివరాలు కల్వకుర్తి మున్సిపాలిటీ కి చెందిన మసూన్, వానరాశి శ్రీశైలం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడగా కల్వకుర్తి న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్లు ఎస్సై వెల్లడించారు, న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్షతోపాటు 600 రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## పాలెంలో కరెంటులో ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని యస్ఈని కలిసిన గ్రామ నాయకులు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామంలో గత కొన్ని నెలల నుండి కరెంటు లో వోల్టేజ్ సమస్యతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి పాలమూరు పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. అరుణమ్మ వెంటనే స్పందించి గ్రామంలో ఉన్నటువంటి సమస్యను పరిష్కరించాలని వనపర్తి సూపర్నెంట్ ఇంజనీర్ కి రాసినటువంటి లెటర్ ను బిజెపి మండల అధ్యక్షులు చీర్ల నరసింహ, గ్రామ నాయకులు గుంటుపల్లి నరేందర్ రెడ్డి, సత్య రెడ్డి, బుద్దేశ్వర రెడ్డి, గుండె బాలకృష్ణ, వాకిటి శ్రీహరి, పెద్ది రవి, జనగ మూర్తి, అంజి, డీజే మూర్తి, మల్లేష్, చీర్ల కురుమూర్తి, చింతల మహేష్, కావలి కురుమూర్తి, కావలి శేఖర్ తదితరులుయస్ ఈ ని కలిసి లేఖను ఇవ్వడం జరిగింది. సూపర్నెంట్ ఇంజనీర్ స్పందించి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.

## మినుములు రైతులకు ఉచితంగా పంపిణీ



**పెబ్బేరు మేజర్‌న్యూస్:** గుమ్మడం క్లస్టర్ రైతువేదికలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్లో భాగంగా 350మంది రైతులకు ఉచిత మినుముల(బ్లాక్ గ్రామ్) విత్తనాలను పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 శాతంతో వీటిని ఉచితంగా అందజేశారు. భూసార పరీక్షలు చేయించిన అనంతరం పంటలు సాగుచేయాలని దీంతో సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి షేక్ మున్నా, ఏఈఓ ప్రశాంత్, హార్టీకల్చర్ అధికారి కృష్ణయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్,ఆంజనేయులు,చక్రవర్తి మరియు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా, ఆశయంగా భావించి తన జీవితాంతం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పోరాడిన గొప్ప యోధుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఉద్యమ నాయకుడిగానే కాక, తెలంగాణ ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ,రాష్ట్ర భవిష్యత్ దిశను సైద్ధాంతికంగా నిర్దేశించిన మహా మేధావి అని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ రచనలు, ఉపన్యాసాలు, పరిశోధనలు తెలంగాణ ఉద్యమానికి మేధస్సుతో పాటు మార్గదర్శకత్వాన్ని కూడా అందించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నిర్మాణం వెనుక ఉన్న శక్తి అయిన జయశంకర్ విద్యారంగంలో చేసిన కృషి, సమానత్వం, ప్రాంతీయ న్యాయం వంటి అంశాలపై ఆయన చేసిన అధ్యయనాలు ఈ తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తపల్లి జయశంకర్ జీవితాంతం తెలంగాణ హక్కుల కోసం పోరాడిన మహానేతలలో ప్రముఖులుగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నుషిత, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, అదేవిధంగా పట్టణంలోని వై ఆర్ ఎం కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, మేకల రాజేందర్, గోపాల్, రమేష్ చారి, గోరట శ్రీను, ఆంజనేయులు, శేఖర్, సదానందం గౌడ్, సైదులు, సంతు యాదవ్, శ్రీను, రాజు సాగర్, శ్రీను,కృష్ణయ్య,పడకంటి వెంకటేష్,జగన్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్



**అచ్చంపేట మేజర్న్యూస్:** తెలంగాణ ఉద్యమ దిక్సూచి ప్రజా పోరాటాలకే జీవితాన్ని అర్పించిన మహర్షి తెలంగాణ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో జయశంకర్ జయంతి సందర్భంగా అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వాళ్ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలొ కమిషనర్ కౌన్సిలర్లు ఆకుల వెంకటేష్ గడ్డం రమేష్. నాయకులు చంద్రమోహన్. కొందూరు చంద్రశేఖర్. శ్రీధర్ మరియు మున్సిపల్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాలయం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్న్యూస్:** మా తెలంగాణ మాకు కావాలి అని నినదించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాలయంలో ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా , అధ్యక్షుడు జే రామచంద్రారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాసులు, పాపిరెడ్డి, విష్ణుమూర్తి, పాండు, రాములు, బాలకృష్ణ, కిషన్ రావు తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా ముందుండి తెలంగాణ ఉద్యమాన్నినడిపించినారని, వారి సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు . కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకలను మండల బీఆర్ఎస్, కాంగ్రెస్, బీ జే పీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో గల జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జీవితాంతం పాటు పడ్డారని రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు విలువైనవని ఆయన సేవలను కొనియాడారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మండల విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి అందించిన సేవలు ప్రశంసనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్, విక్రంతేజ్ గౌడ్, మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తిరుపతి, సతీష్ ,వీరన్న చారి, రాజా చారి, కిట్టు ,మోహన్ చారి గ్రామస్తులు జగన్ గౌడ్ రామస్వామి నాగరాజ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో సాయుధ దళ డి. ఎస్పీ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను ఆర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్. ఐ వెంకటేష్, ఎస్సై లు సుకూర్, తెజేశ్విని, స్వాతి, డీపీవో సెక్షన్ అధికారులు, ఐటీ, డిసిఆర్బి, ఎస్బి విభాగాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**ఐజ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతి నేడు. ఈ సందర్భంగా ఆయన జయంతి వేడుకలను ప్రజలు, మేధావులు, ఉద్యమకారులు, ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ప్రత్యేక రాష్ట్ర సాధానలో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు స్వరాష్ట్ర సాధనలో భాగంగా అలుపెరుగని పోరాటం చేసి,తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బాసు హనుమంతు నాయుడు పూల మాల వేసి, నివాళలుర్పించారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,గంజిపేట రాజు, డి.శేఖర్ నాయుడు, చక్రిధర్ రెడ్డి, ఎదురింటి వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, శ్రీ రాములు, గోవిందు, ముని మౌర్య, రజిని బాబు, గంగాధర్, అంజి, రవీందర్, చాకలి శ్రీనివాసులు, చిన్న, గోవర్ధన్, కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**నవాబుపేట్ మేజర్న్యూస్:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో,గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మాడేమోని నరసింహులు, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ నసీర్ అహ్మద్,నాయకులు నాగిరెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, తాహేర్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు నీలకంఠ, రాము, వెంకటయ్య, శేఖర్ రెడ్డి, నర్సింలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, కారోబార్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు కొనసాగిద్దాం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఊట్కూర్ మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలో బుధవారం రోజు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సేవలను స్మరిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కాంబ్లే, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు... ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని ప్రశంసించారు. అలాంటి మహనీయుల ఆత్మజీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని విద్యార్థులకు వివరించారు.ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలన్న సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, మహమ్మద్ తకి, శ్రీనివాసరావు, ఇబా యాతుల్లా, ధనుంజయ, సుజాత, ఆంజనేయులు, శ్రీనివాస్ రవి, అటెండర్ శివారెడ్డి, స్వీపర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## డా. సర్వే పల్లిరాధా క్రిష్ణ సేవాసదన్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగస్తుల కార్యాలయం డాక్టర్ సర్వేపల్లి రాధా క్రిష్ణ భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు మా తెలంగాణ మాకు కావాలి అని నినదించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా , అధ్యక్షుడు జే రామచంద్రారెడ్డి, మండలశాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. జయశంకర్ సార్ గారు తెలంగాణ సిద్ధాంతకర్తగా ముందుండి తెలంగాణ ఉద్యమాన్నినడిపించినారని, వారి సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని తెలిపినారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాసులు, పాపిరెడ్డి, విష్ణుమూర్తి, పాండు, రాములు, బాలకృష్ణ,కిషన్ రావు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన విద్యార్థులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు వరదాచారి అధ్యక్షతన, వనపర్తి జిల్లా చెలిమి సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు పండితుడు గిరిజాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆది నుంచి అంతవరకు జయశంకర్ పాత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది అని కొనియాడారు, వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో లక్ష్మీ కాంతారావు మహాలక్ష్మి విశ్వబ్రాహ్మణ దంపతులకు రెండవ సంతానంగా ఆగస్టు 6-,1934 లో జయశంకర్ జన్మించారు . ఆ జన్మ బ్రహ్మచారిగా తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన మహనీయుడు అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గా ఉన్నారు, 1952 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధనకై గల్లీ నుంచి ఢిల్లీ దాకా, విదేశాల్లో సైతం తెలంగాణ రాష్ట్ర సాధన ఆవశ్యకత వినిపించారు, తెలంగాణ రాష్ట్ర సాధన జయశంకర్ మేధోసంపత్తి, విద్యార్థుల ఆత్మ బలిదానాల ద్వారానే వచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు రుద్రమదేవి,జ్యోతిలక్ష్మి, గోపాల్ పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. కలెక్టర్ ఆదర్శ సురభి....



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలలో ఘనంగా వన మహోత్సవం





**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ మోడల్ కళాశాల పెబ్బేర్ లో బుధవారం వనమహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెబ్బేరు పట్టణ ఎస్సై దివ్య రెడ్డి ఎంఈఓ జయరాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తద్వారా ప్రకృతి సమతుల్యాన్ని కాపాడ వచ్చుని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ మొక్కలే మానవ సమాజానికి రక్షణ కవచాలని ప్రతి ఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటాలని, మొక్కలే భూతాపం లాంటి వాటికి నిరోధకాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక మొక్కను దత్తత చేశారు.ఈ కార్యక్రమంలో హరితహారం కమిటీ నిర్వాహకులు ఫకీరయ్య, రమేష్ ,డాక్టర్ సిడి బుచ్చయ్య ,కమలాకర్, మరియు అధ్యాపకులు చిన్న గోపాల్ చిన్నయ్య మోసిన్ విజయలక్ష్మి మంగయ్య, నాగమణి, గంగాధర్ నరసింహులు ఖదీర్ రవికుమార్ హఫీజ్, అంజనీ దేవి, సాహిత్య, స్వాతి లు పాల్గొన్నారు.

## మదనాపురం తహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు:



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి.. తుదిశ్వాస వరకు స్వరాష్ట్రం కోసం పరితపించిన ఆదర్శమూర్తి.. శ్రీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి తహసిల్దార్ జెకె మోహన్ కార్యాలయంలో చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి.

**- డీఈవో కు వినతి పత్రం అందజేసిన సీఐటీయూ నాయకులు.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మధ్యాహ్నం భోజనం వర్కర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి. నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో వేతనాల విడుదలపై జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఆరు నెలల నుండి వేతనాలు, సంవత్సరం నుండి గుడ్డు బిల్లులు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో తన వాటాను ఇవ్వడంలేదని దీనివల్ల బిల్లుల చెల్లింపులో మరింత ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిల్లుల మంజూరు చేయకపోవడం వల్ల కార్మికులు అప్పులు తెచ్చి తమ ఇంటిని పోషించుకోవడంతోపాటు,విద్యార్థులను పోషించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇచ్చే గౌరవ వేతనాలు కూడా సక్రమంగా అందజేయడం లేదని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పదివేల వేతనం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తానని హామీ ఇచ్చిందని కానీ హామీని నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని ఇస్తున్న నిధులకు పెరుగుతున్న నిత్యావసర ధరలకు పొంతన లేకుండా ఉందని, పెరిగే ధరలకు అనుగుణంగా పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలను, మధ్యాహ్న భోజనం కార్మికులకు ఇచ్చే వేతనాలను ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఒకవైపు వేతనాలు విడుదల చేయకుండా బిల్లులు చెల్లించకుండా మరోవైపు మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని తీసుకోవడం దుర్మార్గమన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థల అప్పగిస్తే విద్యార్థుల కు అందించే భోజనం లో నాణ్యత ఉండదని పౌష్టికాహారం లోపిస్తుందని అన్నారు. దశాబ్దంగా విద్యార్థులకు సేవలు అందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు కాదని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చినవి ప్రకారం 10వేల వేతనం అమలు చేయాలని ప్రతి స్కూలుకు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని అవసరమైన గ్యాస్ ను సరఫరా చేయాలని గుర్తింపు కార్డులను ప్రభుత్వం ఇవ్వాలని సామాజిక బాధ్యత కల్పించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే మెనూ చార్జీలను పెంచి కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు జీతాలను వెంటనే విడుదల చేసి కార్మిక వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయు అనుబంధం నాయకులు మల్లీశ్వరి కార్మికులు రాధమ్మ, వీరేషమ్మ, శేషమ్మ, శైలజ, పరిమళ, పద్మ, లక్ష్మమ్మ, అడివమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై అన్యాయాన్ని ప్రశ్నించిన విద్యార్థులపై వేధింపులు

**- ఏబీవీపీ నాయకుల ఆగ్రహం**



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బాయ్స్ హాస్టల్లో ఇటీవల జరిగిన సంఘటన విద్యార్థుల్లో ఆగ్రహావేశాలకు దారితీసింది. విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ప్రశ్నించిన వారిపై హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి దురుసుగా ప్రవర్తించారని విద్యార్థులు ఆరోపణలు చేస్తున్నారు. విషయాలను చెప్పిన విద్యార్థులపై వార్డెన్ దౌర్జన్యానికి దిగారని విద్యార్థులు చెబుతున్నారు. బుధవారం ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో వార్డెన్ జగదీశ్వర్ రెడ్డిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్తూ దౌర్జన్యం చేశాడు అటెండెన్స్ వేయకుండా ఖాళీ రికార్డులతో కాలక్షేపం చేస్తూ అధిక సంఖ్యలో విద్యార్థులను చూపుతూ సరుకులను పక్కదారి పట్టిస్తున్నారు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థులకు సరైన ఆహారం ఇవ్వకపోగా ఇదేంటని ప్రశ్నించిన విద్యార్థులపై బూతులతో చెలరేగుతూ కొడుతున్నాడు.బయటకు చెప్తే మీ అంతు చూస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు విద్యార్థులు తరచూ అస్వస్థతకు గురవుతున్న పట్టించుకోవట్లేదని నైట్ వాచ్మెన్ కూడా లేడు అన్నారు పలుమార్లు సమస్యలను వార్డెన్ దృష్టికి తీసుకెళ్లిన ఏమాత్రం మార్పులు లేవని విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు ఇదేంటంటే ప్రశ్నించిన సమాధానం చెప్పకుండా ఏబీవీపీ నాయకులపై దురుసుగా ప్రవర్తిస్తూ నేను ఇలాగే ఉంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అని దాట వేస్తున్నాడని దీనిపై ఏబీవీపీ నాయకులు శివ, రాహుల్, మాట్లాడుతూ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పై అధికారులు పరిశీలించి పరిష్కరించాలని లేనిపక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని బాధ్యుడైన వార్డెను పై చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థుల పక్షాన గళమెత్తుతామని హెచ్చరించారు. ఈ సంఘటనపై బాధ్యత వహించాల్సిన వార్డెన్ను వెంటనే సస్పెండ్ చేయాలని, డిమాండ్ చేస్తూ అధికారులు దీనిపై వెంటనే స్పందించాలంటూ డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో చర్చించాలి

**- బీసీ రిజర్వేషన్లకు నా సంపూర్ణ మద్దతు - నూతన రేషన్ కార్డులతో నెరవేరిన పేదల కల**

**- గద్వాలలో ప్రభుత్వం భవనం మరియు సబ్ స్టేషన్ల నిర్మాణాలకు సుమారు 42.20 కేటాయింపు**

**- గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు విలేకరుల సమావేశంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మాణం చేసిన సందర్భంలో నేను కూడా నా సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగిందన్నారు. నేడు ఢిల్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో ధర్నా కార్యక్రమంలో నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి మరియు మంత్రులు, ఎమ్మెల్యేలకు నా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పందించి కేంద్రం కూడా వెంటనే బీసీల బిల్లుకు మద్దతు తెలిపాలని డిమాండ్ చేశారు. ఎంతో కాలంగా నూతన కార్డులు లేక పేదలు మరియు మధ్యతరగతి ప్రజలు అనేక సంక్షేమ పథకాలకు దూరమయ్యారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల మంజూరుతో పాటు కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు కూడా చేర్చి రేషన్ కార్డులు కొత్తవి ఇవ్వడం హర్షించతగ్గ విషయమన్నారు. అదేవిధంగా పేదల సొంతింటి కల నెరవేర్చడం లో భాగంగా గద్వాల నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, పనులు వేగంగా జరుగుతూ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. గద్వాల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భవనాలు మరియు సబ్ స్టేషన్లు నిర్మాణాలకు సుమారు 40ఎకరాల 20 గుంట భూమి కేటాయిస్తూ జిఓ లు జారీ చేసిందని వివరించారు. ధరూరు మండలంలో గుడెందొడ్డి, పెద్దపాడు గ్రామాల్లో, మల్దకల్ మండలంలో ఉలిగేపల్లి, కుర్తిరావల్ చెరువు, గట్టు మండలంలో తుమ్మలచెరువు, రాయపురం గ్రామాల్లో, కేటి దొడ్డి మండలంలో సోంపురం గ్రామాల్లో మొత్తం 7 విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణం కోసం 18.7 కోట్లు రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. వివిధ భవనాల నిర్మాణాల కోసం భూమి కేటాయింపుల వివరాలు. విద్యుత్ గోదాముల కోసం, విద్యుత్ పరికరాల సబ్ స్టోర్, 10,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం తో 2 గిడ్డంగుల నిర్మాణం కోసం 20.5 కోట్లు రూపాయలు మంజూరు కావడం జరిగినది. మల్దకల్ మండలం సంబంధించిన పి ఏ సి ఎస్ భవన నిర్మాణం, వరి కొనుగోలు కేంద్రం నిర్మాణం, బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం 3 కోట్లు రూపాయలు మంజూరు కావడం జరిగినది. జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం 5 కోట్లు రూపాయలు మంజూరు కావడం జరిగినది. డి టి ఓ / ఆర్ టి ఓ / యువ్ ఓ భవన సముదాయం, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవన నిర్మాణం కోసం 2 కోట్ల రూపాయల మంజూరు కావడం జరిగింది. 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం 33/11కేవ్ సబ్ స్టేషన్ నిర్మాణం 4.5 కోట్లు రూపాయలు మంజూరు కావడం కోసం భూములను కేటాయించారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి, ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి , జిల్లా జూపల్లి కృష్ణారావు కి, వాకిటి శ్రీహరి కి,మంత్రులకు, సంబంధిత మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిరు. త్వరలోనే ఆయా కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థము అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
7 ఆగష్టు 2025

## ప్రమాదపుటంచున ప్రయాణం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** పోలీస్ సిబ్బంది రోడ్డు ప్రమాదాల గురించి ఎంత వివరిస్తున్న,గ్రామీణ ప్రజలు మాత్రం ప్రమాదకరంగా ప్రయాణం ఆపడం లేదు.ఇటీవల కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా,మహిళలు ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు.కాగా బుధవారం వరి నాట్లు నాటడానికి మహిళలు ప్రమాద భరితంగా ఆటోలో ప్రయాణిస్తూ కనిపించిన దృశ్యం,చిన్నపాటి నిర్లక్ష్యం,పెద్ద సమస్య దారి తీయవచ్చు,జాగ్రత్త వహించకుంటే ప్రాణాలకే ప్రమాదం.

## సీపీఐ జిల్లా మహాసభలు ఈనెల 14కు వాయిదా




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జోగులాంబ గద్వాల జిల్లా 3వ మహాసభలు ఈనెల 14వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 7వ తేదీన జరగాల్సిన మహా సభలు అనివార్య కారణాల వలన 7వ తేదీకి బదులు 14వ తేదీకి మార్చడం జరిగిందని పేర్కొన్నారు. బుధవారం నాడు ఆపార్టీ జిల్లా కార్యాలయంలో సీపీఐ నాయకులు రంగన్న, ఆశన్నలతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు అందరు దీనిని గమనంలో (దృష్టిలో) ఉంచుకొని 14వ తేదీన జరిగే జిల్లా సిపిఐ మహాసభల ఏర్పాట్లకు పూనుకొని కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు జి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు అశన్న పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రానికి దరఖాస్తులు ఆహ్వానం




**మద్దూరు మేజర్ న్యూస్:** మండలంలోని దమగ్నపూర్ గ్రామానికి మీసేవ కేంద్రం నెలకొల్పుటకు ఆసక్తి విద్యార్హతలు కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ఎస్.శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. నిర్ణీత సమయంలో దరఖాస్తు ఫారంతో ఈ నెల 12 లోపు నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వయంగా హాజరై ధ్రువపత్రాలు సమర్పించాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ పోరాటంలో నర్వ మండల బీసీ బిడ్డ...



**నర్వ మేజర్ న్యూస్:** బి సి లకు 42% రిజర్వేషన్ కల్పించాలని నేడు ఢిల్లీ లోని జంతర్ మంథర్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం ఏమ్మెల్యే మరియు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్, నియోజకవర్గ నాయకులు మరియు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాల బస్సుల పై పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం

### - డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ను మరియు వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలి

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



**ఐజ మేజర్ న్యూస్ :** ప్రైవేట్ స్కూల్ బస్సులు సీట్ల పరిమితికీ మించి విద్యార్థులను గొర్రెల మందల లాగా తరలిస్తున్న బస్సుల పై పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం , దీనివలన విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉంది అని ఐజ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య అన్నారు అలాగే జిల్లాలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తూ తూ మంత్రంగా తనిఖీలు చేసి వస్తున్నారు తప్ప ఒరిజినల్ సర్టిఫికెట్లు ఉన్నాయా లేదా అని మాత్రం బయటికి చెప్పడం లేదు నకిలీ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లతో చాలా బస్సులు నడుస్తున్నాయి వాటిని తనిఖీ చేయడం లేదు. ఈ మధ్యకాలంలోనే లయోలా స్కూల్ బస్సు కి ఇన్సూరెన్స్ లేకుండానే రోడ్లపైకి వచ్చి ఒక వ్యక్తి ప్రాణాలను తీసింది. ఈ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు జిల్లాలో ప్రవేట్ స్కూల్ ల నుండి ముడుపులు తీసుకొని చూసి చూడకుండా వ్యవహరిస్తున్నారని జిల్లా అంతట ప్రజలు అనుకుంటున్నారని అని అన్నారు. ముడుపులు వస్తున్నాయని తనిఖీ చేయడం లేదా అని అన్నారు, ఒకవేళ తనిఖీలు చేస్తే ఇన్సూరెన్స్ లేని బస్సులు రోడ్లపైకి ఎందుకు వస్తున్నాయి? ఎందుకు మనసుల ప్రాణాలు తీస్తున్నాయి? అసహనం వ్యక్తం చేశారు. నడిగడ్డ లో ఉన్న ప్రైవేట్ స్కూల్ బస్సులకు పర్మిట్, ఫిట్నెస్ ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, క్లీనర్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎమర్జెన్సీ విండో, విండోలకు జాలీలు లేకున్న రోడ్లమీద దర్జాగా తిరుగుతున్నాయి. ఎందుకు తనిఖీ చేయడం లేదు? ఐజ మండలంకు సంబంధించి బస్సులను తనిఖీలు చేయడం మంచిదే, మార్పును స్వాగతిస్తున్నాం కాని నడిగడ్డ లో ఒక ఐజ మండలమే ఉందా? అక్కడ మాత్రమే ప్రవేట్ స్కూల్ ఉన్నాయా? గద్వాల పట్టణంలో చాలా ప్రైవేట్ స్కూల్ లు ఉన్నాయి.చాలా బస్సులున్నాయి మరి వీటిని ఎందుకు తనిఖీలు చేయడం లేదు దీని వెనక ఉన్న మతలబు ఏమిటి? వీటికి చాలా కాలం నుండి కూడా ఏ అనుమతులు లేకుండా నడుపుతున్నారు. అదేవిధంగా పక్క రాష్ట్రాల నుండి బస్సులు తీసుకొచ్చుకొని కూడా దొంగచాటున నడుపుతున్నారు వీటిని ఎందుకు సీజ్ చేయడం లేదని అన్నారు. ఏమైనవి తనిఖీలు? గద్వాల పట్టణం లో, ధరూర్ మండలంలో, గట్టు మండలంలో, మల్లకల్ మండలంలో, ఉండవల్లి మండలంలో, వడ్డేపల్లి మండలంలో, ఇటిక్యాల మండలలలో ఇకపోతే బస్సులలో పరిమితి సీట్లకు మించి విద్యార్థులను గొర్లమంద లాగా తరలిస్తున్నారు. పలుమార్లు సోషల్ మీడియా లో ఐజ మండల కేంద్రంకు చెందినటువంటి శ్రీకృష్ణవేణి ప్రైవేట్ పాఠశాల, శ్రీ చైతన్య, న్యూ గీతాంజలి బస్సుల లో మనం చూసాం బస్సు డోర్ దగ్గర నిలబడి విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. దీనిపైన జిల్లా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. విద్యార్థుల ప్రాణాలు ముఖ్యమా లేకపోతే.. వ్యాపారం ముఖ్యమా అని ఇవాళ ప్రజలు అనుకుంటున్న పరిస్థితి ఈ జిల్లాలో ఉండడం దురదృష్టకరం అని అన్నారు. గతంలో ఐజ మండల కేంద్రంలో న్యూ గీతాంజలి–కాకతీయ బస్సులు టక్కరి అయినాయి అదే విధంగా నవ భారతి స్కూల్ బస్సు కూడా మొన్ననే జిల్లా కేంద్రంలోని నోబెల్ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి పిల్లలు ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి ప్రజలు చూశారు. ప్రజలు చూసి తక్షణం బస్సును ఆఫ్ చేశారు. నడిగడ్డలో విమర్శలకు తావివ్వకుండా జిల్లా అంతట నిష్పక్షపాతంగా వ్యవహరించి బస్సులను తనిఖీలు చేయాలని డిటిఓ గారికి విన్నవిస్తే కూడా చర్యలు తీసుకోవడం లేదు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి పై అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ టౌన్ మాజీ ప్రెసిడెంట్ వీరేష్, తులసి గౌడ్, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాటం చేసిన మహ నీయుడు ఆచార్య జయశంకర్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ జయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు శిరీష ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె ఎల్లన్న, మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలధికారి మోసిన్ వేరువేరుగా ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా అహర్నిశలు తపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహానేత ప్రొఫెసర్ జయశంకర్ అని వారు కొనియాడారు.నేటి యువత జయశంకర్ ఆశయ సాధనకై ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయాలపై పనిచేయాలని వారు కోరారు. మండలంలోని లాల్ కోట చౌరస్తాలోని గౌతమి మోడల్ స్కూల్ లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోయిల్ దిన్నె శాంతి నగర్ రోడ్డును క్రొత్తగా నిర్మించండి



**ఐజ మేజర్ న్యూస్ :** వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బోయ రామకృష్ణ ఆధ్వర్యంలో వార్డల పర్యాటనలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో వీధులను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు అందులో భాగంగా కర్నూల్ రోడ్డుకు ఆనుకుని ఉన్న కోయిల్ దిన్నె రోడ్డును వేయాలని అన్నారు. ప్రధాన సమస్య ఏంటంటే ఈ కోయిల్ దిన్నె రోడ్డు పై బడి పిల్లలు ప్రజలు మోటార్ సైకిళ్ళు చిన్న పాటి వర్షం పడితే బురదకు జారి పడుతున్నారు అని అన్నారు. జాతీయ రహదారి ఎన్ హెచ్44 అతి దగ్గరగా ఉండే ఈ రోడ్డు వెంట నిత్యం భారీ వాహనాలు తిరుగుతుండటం వలన వర్షం పడి గుంతలు ఏర్పడి ప్రతీసారి మోకాళ్ళ లోతు నీరు వచ్చి చేరుతోంది. కనీసం మున్సిపాలిటీ అధికారులు స్పందించి మున్సిపాలిటీ సరిహద్దు వరకు అయిన బీటీ రోడ్డును వేయాలని కోరుతున్నాము. ఈ దారిన తిరిగే ప్రజలు ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు అని ఇబ్బందులకు గురవుతున్నారు. సీసీ రోడ్లు లేక మురుగు కాలువలు లేక వర్షం నీరు రోడ్డు మీదనే నిలిచిపోతున్నాయి. రోడ్డు మీదనే వర్షం నీరు ఆగడం వలన చిన్నారులు , 9 , 10వ వార్డుకు ఆనుకుని ఈ రోడ్డు ఉండటం వలన కాలనీ ప్రజలు నిత్యం డెంగీ మలేరియా వ్యాధులతో సతమతమవుతున్నారు. అలాగే తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని కోరుతున్నాము. లేని పక్షంలో కోయిల్ దిన్నె రోడ్డు బురదలోనే ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు మోహన్ యాదవ్ , శేఖర్ ఆచారి , ఈశ్వర్, నరేష్, రాఘవేంద్ర , బోయ హుస్సేన్ , గోవర్ధన్ , హరి , అయ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం కారూరు దుందుభి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా లతీఫ్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా,మండల ఆర్ఐ రామాంజనేయులు, జిల్లా మైనింగ్ అధికారులు,మండల పోలీస్ సిబ్బంది.అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## వైభవంగా శ్రావణ పవిత్రోత్సవాలు ప్రారంభం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో శ్రావణ పవిత్రోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి .శ్రావణ శుద్ధ త్రయోదశి పూర్వాషాడ నక్షత్ర యుక్త ఉదయం యాగశాల మండపాలంకరణ తో పవిత్ర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు.దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఆలయ అర్చకులు, వాయిద్య కారులకు వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు భాస్కరాచారి ,కమలాకర్, నాగరాజు, బాదం వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో జరిగిన భారీ ధర్నాలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** బిజెపి కేంద్ర ప్రభుత్వం బిసి లను పట్టించుకోవడం లేదని, రాహుల్ గాంధీ నాయకత్వంలో బిసి లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన భారీ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య నాయకులతో పాటు నడిగడ్డ నాయకురాలు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత హాజరైనారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం గాంధీనగర్ కాలనీకి చెందిన వంగూరి రవి (38) అనే వ్యక్తి మూడు నెలల క్రితం కూలి పనికి వెళ్తున్నానని చెప్పి ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య వంగూరు స్వరూప బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. గతంలో కూడా ఇలాగే తాగి పది రోజులు ఇంటికి రాకుండా ఉండేవాడని ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని ఎస్సై తెలిపారు, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నెంబర్లకు 8712657752, 8712665760ను సమాచార ఇవ్వాలని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## సైబర్ నేరలపై విద్యార్థులకు అవగాహన. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు, అనంతరం వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### - సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం : ఊట్కూర్ ఎస్ఐ వి రమేష్




**ఊట్కూర్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం రోజు సైబర్ జాగృత దివాస్ సందర్భంగా ఊట్కూర్ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాటల ద్వారా నాటకాల రూపంలో సైబర్ నేరాల పైన అవగాహన కల్పించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికగా మోసాలు జరిగే ప్రమాదం అధికంగా ఉందని తెలిపారు. సాధారణంగా జరిగే సైబర్ నేరాల గురించి వివరించారు. ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంక్ %ూ్యూ%, పాస్వర్డ్ అడిగి డబ్బు మోసాలు. ఫేక్ లింక్స్ క్లిక్ చేయించి పర్సనల్ డేటా దొంగతనం సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు ద్వారా మోసం లావాదేవీలకు సంబంధించి ఫిషింగ్, స్మిషింగ్, విషింగ్ మోసాలు అపరిచిత యాప్‌ల ద్వారా మొబైల్ హ్యాకింగ్ అవుతున్నాయని అలాంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. సైబర్ నేరాలపై ఊట్కూర్ పోలీసుల సూచనలు: బ్యాంక్ డిటైల్స్, %ూ్యూ%లు ఎవరితోనూ పంచుకోకండి.అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు. ఫోన్‌కు వచ్చిన అపరిచిత లింకులు, మెసేజ్‌లను వెంటనే డిలీట్ చేయండి. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోకండి. ఫేక్ కాల్స్, మోసపూరిత లింకులపై తక్షణమే 1930 లేదా %ఙఙ.ఎఎవతీఎతీఅఎవ.ప్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు. పబ్లిక్ %ఔఱ-ఖీఱ% నెట్‌వర్క్‌లలో లావాదేవీలు చేయరాదని, ప్రజలందరూ పై సూచనలు పాటించి సైబర్ మోసాల నుంచి తమను తాము రక్షించుకోవాలి, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ పోలీసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుసుమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాద వశాత్తూ దుందుభి నది చెక్ డ్యామ్ లో పడి మహిళా గల్లంతు..!

### - మృత దేహాన్ని గాలించి బయటికి ఫైర్ సిబ్బంది స్థానికులు





**జడ్చర్ల అర్బన్ , మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని నెక్కొండ గ్రామ శివారులో గల దుందుభి నదిలో నిర్మించిన చెక్ డ్యామ్ లో ప్రమాద వశాత్తు పడి నెక్కొండ గ్రామానికి చెందిన బెల్లం జ్యోతి 32 గల్లంతయింది. దీంతో మహిళ మృతదేహం కొరకు ఫైర్ సిబ్బంది స్థానికులతో కలిసి చెక్ డ్యామ్ లో గాలింపు చేపట్టారు. నెక్కొండ గ్రామానికి చెందిన బెల్లం రామస్వామి భార్య జ్యోతి దుందుభి నదిలో నిర్మించిన చెక్ డ్యామ్ పై నుంచి. నడుచుకుంటూ కూలి పనికి వెళ్తున్నట్లు సమాచారం. ఇటీవల కురిసిన వర్షాలకు నదిలోని చెక్ డ్యాం సమీపంలో నీరు ఎక్కువ గా నిలబడడంతో కాలు జారి పడిన మహిళ గల్లంతయినట్లు అటుగా వెళ తున్న స్థానికులు గమనించారు. దీంతో ఈ విషయాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు తెలియజేయడంతో అక్కడి చేరుకున్న వారు చెక్ డ్యామ్ నీటిలో జ్యోతి కొరకు గాలింపు చేపట్టారు. అయినా జ్యోతి ఆచూకీ లభించకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది గాలింపు చేపట్టారు. రెండు గంటల పాటు ఫైర్ సిబ్బంది, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టిన తర్వాత మహిళా మృత దేహం లభించింది.కాగా మృతి రాలికి నలుగురు మగ సంతానం ఉన్నారు. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలను పర్యా వేక్షించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బీసీ రెజర్వేషన్ కోసం అని, బీసీ లను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ : మాచర్ల అజయ్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** బీసీ రిజర్వేషన్ అని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్దా చేస్తున్న దొంగ దీక్షలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి అని, ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ అని బీసీ సామాజిక వర్గాన్ని పూర్తిగా మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజయ్ గౌడ్ అన్నారు. బుధవారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా అజయ్ గౌడ్ మాట్లాడుతు బీసీ ల విషయం లో నిజంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఎంతమంది బీసీలకు అవకాశం ఇచ్చావు, అలాగే ఎంతమంది ఓసీలకు మంత్రి పదవులు కట్టబెట్టారు.మీకే గనుక చిత్తశుద్ధి ఉంటే బీసీ లకు చాలా మంత్రి పదవులు ఇవ్వాలి కదా అన్నారు.అలా ఇవ్వకుండా బీసీలపట్ల కపట నాటకాన్ని అంత బీసీ సామాజిక జనాలు గమనిస్తూనే ఉన్నారు. బీసీలకు మాయమాటలు చెప్పి నమ్మించి ఓసీలను అందలమెక్కిస్తున్నావు,నిజంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వచ్చే స్థానిక ఎలక్షన్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి, కానీ మీ పబ్బం గడుపు కోవడానికి ఉద్దేశపూర్వకంగా రాష్ట్రం లో 42 శాతం లో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఏలా చూస్తున్నావు. అలా జరిగితే బీసీ లకు నీవు ఇవ్వాలని చూస్తున్న రిజర్వేషన్ 32% మాత్రమే అని,మీరు, మీ కాంగ్రెస్ పార్టీ చేయబోయే మోసాన్ని రాష్ట్రం లో ఉన్న బీసీ సామాజిక వర్గానికి ఎప్పటికి జరగనియ్యకుండా మేము మా బీజేపీ పార్టీ చూసుకుంటుందని,బీసీ సామాజిక వర్గానికి నిజమైన న్యాయం చేయాలంటే బిజెపితోనే సాధ్యం అని అజయ్ గౌడ్ అన్నారు. అలాగే రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రజలలో మీ పట్ల ఉన్న ద్వేషన్ని ఓట్ల ద్వారాజనం నిరూపిస్తారని చెప్పారు.

## ప్రధాన రోడ్డు వెంట ప్రమాదకరంగా వృక్షాలను తొలగించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు వెంట ప్రమాదకర వృక్షాలను తొలగించాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు, నాగర్ ఉన్ కర్నూల్ అచ్చంపేట ప్రధాన రహదారి వెంట వివిధ గ్రామాల పరిధిలో పలుచోట్ల వేప చెట్లు తదితర భారీ వృక్షాలు ఎండిపోయి, కాలిపోయి విరిగిపోయి చాలాకాలంగా వాహనదారుల రాకపోకలకు ప్రమాదకరంగా మారాయి. సమస్యపై అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు విన్నవించుకుంటున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం అవుతుంది, ఇప్పటికైనా ప్రధాన రోడ్డు కిరువైపులా ఎండిపోయిన వృక్షాలను తొలగించి ప్రమాదకర పరిస్థితులను అరికట్టాలని చెబుతున్నారు అంతేకాకుండా ప్రధాన రహదారి వెంట ఇరువైపులా గల వృక్షాలకు కొన్ని వ్యాపార సంస్థలు ఇసుప ముక్కలతో కొంతకాలానికి ఆ చెట్లు ఎండిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు అధికారుల అనుమతి లేకుండా ప్రైవేటు వ్యాపార సంస్థల రోడ్లకు ఇరువైపులా చెట్లకు ఇనుప శిలలను కొట్టి రోడ్లను బోట్లను బిగించడం నేరమని ఆరోపిస్తున్నారు ఆర్ అండ్ బి అధికారులు తదితరులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఏసిబికి చిక్కిన ఇరిగేషన్ ఏఈ



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** లంచం తీసుకుంటూ ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మహమ్మద్ ఫయాజ్ ఏసిబికి చిక్కారు. ఈ సంఘటన బుధవారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. 150 గజాల స్థలానికి సంబంధించి వివిధ శాఖల యన్ఓసి పొందేందుకు అవసరమైన అనుమతి కోసం స్థలం యజమాని ఇరిగేషన్ శాఖ అధికారులను సంప్రదించారు. ఈ క్రమంలో సంబంధిత ఏఈ మహమ్మద్ ఫయాజ్ స్థల యజమానికి లంచం డబ్బులు డిమాండ్ చేశారు. రూ. 5 వేలు ఇస్తేనే పని చేస్తాను అని మోరాయించడంతో గత్యంతరము లేక రూ. 3 వేలకు ఏఈకి ఒప్పించారు. ఈ సందర్భంలో 1టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న ఓ బేకరిలో ఇంటి స్థల యజమాని నుండి లంచం డబ్బులు తీసుకొంటుండగా ఏసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసిబి అధికారి సిహెచ్ బాలక్రిష్ణ అధ్వర్యంలో అధికార సిబ్బంది ఇరిగేషన్ ఏఈని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే బండ్ల



**కె.టి దొడ్డి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని ప్రధాన కాలువ కింద ఉన్న %ణ%9 కింద ఇర్కిచేడు ,తండా, ముసలం దొడ్డి గ్రామాలలో డి9 కింద సాగునీరు అందడం లేదని రైతులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడంతో డి9 కాల్వను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి కాల్వకు నీరు వచ్చేలాగా కృషి చేస్తానని తెలిపారు. %ణ%9 కాల్వ కింద 3000 ఎకరాలు పత్తి వరి మొదలగు పంటలు కాల్వ కింద సాగు చేశారు. వరి పంటలకు నీరు అందడం లేదని రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి చివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు అధికారులతో మాట్లాడి విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క రైతుకు నీళ్లు అందించడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జెడ్పిటిసి రాజశేఖర్ నాయకులు రాజేష్ చంద్రశేఖర్, రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ ధర్నాచౌకు.లో ధర్నా చేపట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్.



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర శాసనసభ్యులు జిఎంఆర్. జి మధుసూదన్ రెడ్డి అన్న ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ . శెట్టి శేఖర్ .తోట శ్రీహరి .వడ్డే కృష్ణ .ఒన్నడి గోపాల్ . రామ్చంద్రి . నరసింహ . వెంకటేష్ , సాయి. జమీర్ .చంద్రశేఖర్. శివకుమార్ .తెలుగు వెంకటేష్ దామోదర్ . కరాటే శ్రీను సాకలి వెంకటేష్ బాలరాజు నర్సింలు .నరేష్ ఆంజనేయులు . బోయ ప్రకాష్ రామాంజనేయులు . గోవర్ధన్ .కుమార్ .కార్తీక్ . నెల్లికుంది వెంకటేష్ . గూడూరు శేఖర్ ., చిన్న. తిరుపతి .కుమ్మరి సాయిలు .కందుల రాములు . మరియు దేవరకద్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - బిజెపి నేత తల్లోజు ఆచారి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బిజెపి నేత తల్లోజు ఆచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో పాలమూరు చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం పాలమూరు చౌరస్తా నుండి శివాజీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు, అంతకుముందు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం శివాజీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి బిజెపి నేత తల్లోజు ఆచారి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దలెక్కిందని విమర్శించారు, దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న పూర్తి స్థాయిలో 6 గ్యారంటీలు అమలు కాలేదని మండిపడ్డారు, హామీలు నెరవేర్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు, ఆరు గ్యారంటీలు అమలుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు, ఈనెల 15 తేదీ లోపు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనియెడల ఈనెల 30వ తేదీన చలో కొండారెడ్డి పల్లికి వృద్దులు, వికలాంగులు, వితంతువులతో ముట్టడిస్తామని ఆచారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండేలా రామచంద్రారెడ్డి, కండె హరిప్రసాద్, రాంభూపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, శ్యామ్, గుండోజు గంగాధర్, వివేకానంద, నరేష్ గౌడ్, సురేందర్ గౌడ్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సమయపాలన పాటించని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు





**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలానికి చెందిన లక్ష్మాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల సమయపాలనపై గ్రామస్థుల నుంచి తీవ్ర ఆరోపణలు వెలువడుతున్నాయి. బుధవారం సూర్య ప్రతినిధి పాఠశాలను సందర్శించగా, 36 మంది విద్యార్థులు ఉండే ఈ పాఠశాలలో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే బోధన చేస్తున్న దృశ్యం కనిపించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) విధుల్లో లేకపోవడం, మరో ఉపాధ్యాయురాలు పదిరోజులుగా సెలవులో ఉండడాన్ని స్థానిక ఉపాధ్యాయులే తెలిపారు. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు విద్యనందించే ఈ పాఠశాలలో టీచర్ల హాజరు లోపం, పిల్లలపై ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మధ్యాహ్నం తర్వాత హెచ్ఎం తన సహోద్యోగి రిటైర్మెంట్ కార్యక్రమానికి వెళ్లినట్లు ఉపాధ్యాయులు వివరించారు. అయితే ఈ అంశంపై మండల విద్యాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించగా, "అందరు ఉపాధ్యాయులు విధుల్లో ఉన్నారు" అని సమాధానమిచ్చారు. మరల స్పష్టత కోరినప్పుడు మాత్రమే హెచ్ఎం మధ్యాహ్నం తర్వాత వెళ్లినట్లు, టీచర్ సెలవులో ఉన్నట్లు వెల్లడించారు. దీనితో మండల విద్యా అధికారికి ఉపాధ్యాయుల హాజరు సమాచారం స్పష్టంగా లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గ్రామస్థులు, బడి పిల్లల తల్లిదండ్రులు ఈ పరిస్థితిని తీవ్రంగా ఖండిస్తున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టీచర్లపై తగిన చర్యలు తీసుకోవాలని, జిల్లా విద్యా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని మండలం ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వృత్తి విద్యా కళాశాల భవన మరమ్మతులకు నిధులు మంజూరు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణంలోని వృత్తి విద్యా కళాశాఖ భవన మరమ్మతులకు రూ. 20 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇందులో కలెక్టరేట్ నుండి రూ. 10 లక్షలు మరో పది లక్షలు ఇంటర్మీడియట్ బోర్డు నుండి మంజూరు అయ్యాయి. మరమ్మతు పనులు దగ్గరుండి పకడ్బందీగా చేయించుకోవాలని, విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ పట్టణంలోని వృత్తి విద్యా కళాశాలను సందర్శించారు. తరగతి గదులు పరిసరాలు పరిశీలించిన కలెక్టర్ కళాశాలకు అవసరమైన మరమ్మతులు దగ్గరుండి చేయించుకోవాలని ప్రిన్సిపాల్ ను సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం తో పాటు పరిసరాలకు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల నమోదును అడిగి తెలుసున్నారు. మొదటి సంవత్సరం 544 విద్యార్థులు ఉండగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 350 మంది చదువుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి, లెక్చరర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,

నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757